మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 210 | కర్నూలు | శుక్రవారం ఆగష్టు 29 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509


# ఉల్లి రైతులకు గుడ్ న్యూస్..

## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..

అమరావతి, ఆగస్టు 28 రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (అఓ అష్ట్రజీనిటతీజీఎజీఎబీ) ఇవాళ(గురువారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఈరోజు నుంచే క్వింటాకు రూ.1,200 చొప్పున రైతుల వద్ద నుంచి ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు.

**కమ్యూనిటీ హాళ్లల్లో ఉల్లిని నిల్వ చేయాలి..** ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతోపాటు ఆధునికీకరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

**పెట్టుబడులపై చర్చ...** మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కుల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రీయల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు సీఎం చంద్రబాబు.

**ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలి..** అలాగే.. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

**ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు...** ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదని సూచించారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# ఎపి వ్యాప్తంగా భారీ వర్షాలు

### పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
### రాకపోకలకు తీవ్ర అంతరాయం
### మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా ఆదేశాలు
### పరిస్థితిని సమీక్షించిన హోంమంత్రి అనిత



అమరావతి,ఆగస్టు 28 : ఏపీలో భారీ వర్షాలు బీభత్సంగా కురుస్తున్నాయి. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడం వల్ల అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నదులు, వాగులు పొంగిపొర్లు తున్నాయి. రోడ్లు నీటితో నిండిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన ప్రభుత్వం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో ఉంది. మత్స్యకారులు సముద్రానికి వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశాయి. అవసరం లేకుండా బయటకు రావొద్దని అధికారులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. గురువారం నాడు హోంమంత్రి అనిత ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ చేసి మాట్లాడారు. వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు హోంమంత్రి అనిత. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారాయన. ప్రస్తుత ఇన్ఎ÷-లో, ఔట్ ఫ్ల 3.62 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్.

# ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాలు

### రాకపోకలకు ఇబ్బందిగా మారిన వరదలు
### పెనుగంచిప్రోలు నుండి మధిరకు నిలిచిన రాకపోకలు

విజయవాడ,ఆగస్టు 28 వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది.. ఒడిశా తీరాన్ని అనుకుని పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణం చేస్తోంది.. అల్పపీడన ప్రాంతం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా విస్తరించింది రుతుపవన ద్రోణి... దీని ప్రభావంతో.. రాగాల ఐదు రోజుల పాటు- ఆంధ్రప్రదేశ్‌తో పాటు- తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ.. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఇక ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాల ప్రభావం స్పష్టంగా కనపడుతోంది. జగ్గయ్యపేటలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలలో వరి, పత్తి, పొలాలు నీట మునిగాయి. కూచి వాగు వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో పెనుగంచిప్రోలు నుండి తెలంగాణ మధిరకు రాకపోకలు



నిలిచాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందాపురం వద్ద నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈరోజు ఉదయం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. నల్లవాగు ఉధృతంగా ప్రవహించడంతో నందిగామ - చందర్లపాడు మండలాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇక, మైలవరం నియోజకవర్గంలో ఉన్న ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు వద్ద ఏనుగు గడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనితో చిలుకూరు, దాములూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏనుగు గడ్డ వాగుకు పై ప్రాంతాల నుండి నీరు అధికంగా వస్తుండటంతో చిలుకూరు వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

# ఏడేళ్ల తర్వాత చైనాకు మోదీ..

### ఇక అమెరికాకు మామూలుగా ఉండదు..



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన తేదీ ఖరారు అయింది. ఈనెల 31వ తేదీన ఆయన చైనా వెళ్లనున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశాలు జరపనున్నారు. అంతేకాదు.. సెప్టెంబర్ 1వ తేదీన రష్యా అధ్యక్షుడు వ్లాదమిర్ పుతిన్‌తోనూ ఆయన భేటీ కానున్నారు. షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన (ఎస్‌సీఓ) సమిట్‌లో పాల్గొననున్నారు. ప్రపంచం దృష్టంతా మోదీ.. చైనా పర్యటనపైనే పడింది. రష్యాతో చమురు వ్యాపారాల కారణంగా అమెరికా దారుణమైన రీతిలో టారిఫ్‌లు విధించింది.భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించింది. దీంతో ఇండియా వ్యాపారం మెల్లమెల్లగా దెబ్బతింటూ వస్తోంది. మరోవైపు చైనాపైనా అమెరికా భారీ స్థాయిలో టారిఫ్‌లు విధించింది. ఇలా అమెరికా కారణంగా భారీఎత్తున వ్యాపారాలు నష్టపోయిన భారత్, చైనాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది. దానికి తోడు దాదాపు ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనా వెళుతున్నారు. చైనా అధ్యక్షుడ్ని కలవబోతున్నారు.2018లో జరిగిన ఇన్‌ఫార్మల్ సమిట్‌కు మోదీ వెళ్లారు. వూహాన్‌లో చైనా అధ్యక్షుడితో భేటీ అయ్యారు. తర్వాతి కాలంలో రెండు దేశాల మధ్య సరిహద్దుల గొడవల వల్ల సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. రెండు దేశాల నేతలు బయట కలవటం తప్ప.. చైనాకు మోదీ వెళ్లిం ది లేదు. అమెరికాతో టారిఫ్ వార్ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. రెండు దేశాల నేతలు సరిహద్దుల గొడవలు, యూఎస్ టారిఫ్‌లతోపాటు మరికొన్ని కీలక విషయాలపై చర్చించనున్నారు.

# కృష్ణానదికి పెరుగుతున్న వరద

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు

మచిలీపట్నం,ఆగస్టు 28( : కృష్ణానదికి వరద ప్రవాహం మెల్లగా పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద ఉధృతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి కారణంగా, ఇప్పటికే 3.26 లక్షల క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల చేసినట్లు- తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తోట్లవల్లూరు ప్రాంతంలో ప్రత్యేకంగా టీ-మ్ సిద్ధంగా ఉన్నట్లు- కలెక్టర్ తెలిపారు. ప్రమాదాన్ని ముందుగానే నివారించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. బుడమేర ముంపు ప్రాంతంలోని ప్రజలను ముందుగానే హెచ్చరించాం అని కలెక్టర్ వెల్లడించారు. వరద నీరు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున, ఆ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నదికి ఆనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ప్రయాణ వాహనాలు, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధం చేసినట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. నది ఒడ్డున, లోతట్టు- ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను పాటించాలని కోరారు. ఎవరూ వాగులు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు-న్నామని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.



# కృష్ణానదిలో వరద ఉధృతి నేపథ్యంలో హై అలర్ట్

కృష్ణజిల్లా, ఆగస్టు 28 : కృష్ణానదిలో వరద ఉధృతి నేపథ్యంలో మచిలీపట్నం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని కృష్ణజిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. వరద బాధితులు ఎవరైనా సహాయక చర్యల కోసం ఈ నంబర్‌లో 08672 252572 సంప్రదించాలని సూచించారు. సురక్షిత ప్రాంతాల్లో వరద సహాయక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆర్టీవోలను ఆదేశించారు కలెక్టర్ బాలాజీ.వరద ఉధృతి మరింత పెరిగితే లంక గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తామని తెలిపారు. బుడమేరు పరిధిలో కూడా కొంత వర్షపాతం నమోదు కావడంతో గత ఏడాది వచ్చిన బుడమేరు వరదల తాకిడికి గురైన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంత గ్రామస్తులను అప్రమత్తం చేశామని చెప్పుకొచ్చారు. తోట్లవల్లేరు మండలంలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని పంపించాలని ప్రభుత్వాన్ని కోరామని పేర్కొన్నారు కలెక్టర్ బాలాజీ.



# సంపాదకీయం

## ప్రతి ఐదేళ్లలో 60 శాతం పెరుగుదల

బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరువ అవుతోంది. బంగారం ధర ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. గత ఇరవై ఏళ్లలో పసిడి ధరల వేగం చూస్తే మతిపోతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2000వ సంవత్సరంలో రూ.4,400 ఉండగా.. 2005 నాటికి రూ.7 వేలకు పెరిగింది. 2010లో తులం బంగారం ధర రూ.18,500గా ఉండగా.. 2015 నాటికి రూ.26,300కి చేరుకుంది. 2020లో 10 గ్రాముల బంగారం ధర రూ.48,600గా ఉంది.ప్రస్తుతం తులం బంగారం ధర రూ.1,03,000గా ఉంది. పసిడి ప్రతి ఐదేళ్లకు సగటున 50 నుంచి 60 శాతం దాకా పెరుగుతూ చ్చింది. ఏడాదికి కనీసం 15 శాతం రేటు పెరుగుతోంది. నిజానికి కరోనా సమయంలో బంగారం ధర పెరిగినా.. తులం బంగారం రూ.లక్షకు చేరడానికి మరో పదేళ్లు పడుతుందని అప్పట్లో అంచనా వేశారు. కానీ ఆ అంచనాలన్నీ తప్పని నిరూపిస్తూ.. ఐదేళ్లు తిరక్కుండానే.. పుత్తడి రూ.లక్ష దాటి సామాన్యుల్ని బెదరగొడుతోంది.భౌగోళిక రాజకీయ అనిశ్చితుల తరుణంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ ధరలు చూశాక అసలు బంగారం ఎలా కొనాలా అని సామాన్యులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఓవైపు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. మరోవైపు పండగల సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇలాంటి టైమ్ లో పసిడి అందుబాటులో లేకుండా పోవడం సామాన్యుడికి మింగుడుపడటం లేదు. తులం బంగారం రూ.లక్ష పెట్టి కొని కూతుళ్ల పెళ్లిళ్లు చేయడం మధ్యతరగతి తండ్రులకు తలకు మించిన భారంగా మారింది. కానీ భారతీయ సమాజంలో పెళ్లంటే.. బంగారం తప్పనిసరి. అలాంటి పసిడి కొనే పరిస్థితి లేకపోవడంతో.. చాలా కుటుంబాల ప్లాన్లు తల్లకిందులౌతున్నాయి. కొంతమంది ఇతరత్రా ఖర్చు?లు తగ్గించుకుని, మరికొంతమంది బడ్జెట్ ఇంకా పెంచుకుని ఏవో తంటాలు పుడతున్నారు. కానీ మెజార్టీ మిడిల్ క్లాస్ తండ్రులు మాత్రం దేవుడిపైనే భారం వేసి నెట్టుకొస్తున్నారనే చెప్పాలి జూలై నెలలో కాస్త తగ్గుముఖం పట్టినట్టు అనిపించిన బంగారం ధరలు ఈ నెల మొదటి వారంలో ఊహించని విధంగా భారీ పెరుగుదలను నమోదు చేశాయి.భారతీయులకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, పండగల సమయాల్లో కచ్చితంగా గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేస్తుంటారు. ఆడపిల్ల పెళ్లి సమయంలో వారికి బంగారం పెడతారు. ఇది మన దగ్గర ఎప్పటినుంచో సంప్రదాయంగా ఉంది. ఇంకా ఏదైనా చిన్న పిల్లల ఫంక్షన్ల సమయాల్లో బంగారాన్నే గిఫ్ట్‌గా ఇస్తుంటారు. అంతటి డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ దృష్ట్యానే రేట్లు ఉంటాయి. ఇక ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా బంగారానికి ఊహించని స్థాయిలో డిమాండ్ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రేట్లు కూడా రికార్డు స్థాయి గరిష్టాలకు ఎగబాకుతున్నాయి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతో డాలర్ ప్రభావితం అవడం, యూఎస్ విధిస్తున్న సుంకాలు వెరసి బంగారం ధరలు పెరుగుతున్నాయి. సాధారణంగా డాలర్ బలం పుంజుకుంటే బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ విపణిలో బంగారం ధరలకు డాలర్ విలువకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రస్తుతం గ్లోబల్ ఉద్రిక్తతల మధ్య మార్పులకు లోనవుతున్న బంగారం ధరలు ప్రస్తుతం పెరుగుతున్నాయి.ట్రంప్ టారిఫ్ లు పలు దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేశాయి. మార్కెట్లలో అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఇలాంటి సంక్షోభ, సంక్లిష్ట సమయాల్లో బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉంటుంది. తద్వారా పెట్టుబడిదారులు ఇటువైపు మొగ్గుచూపుతారు. దీంతో రేట్లు కూడా పెరుగుతుంటాయి. భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ పెద్ద మొత్తంలో దిగుమతి సుంకాల్ని విధించారు. గోల్డ్ రేటు భారీగా పెరగ్గా.. మళ్లీ రష్యా చమురు వివాదం పరిష్కారం అయ్యే వరకు భారత్‌తో చర్చలేం ఉండవని ట్రంప్ చేసిన ఒక్క ప్రకటనతో బంగారం రేట్లు మళ్లీ భారీగా పుంజుకున్నాయి. ఆల్ టైమ్ హైని నమోదు చేశాయి.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా పసిడి వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇప్పటివరకు పన్ను మినహాయింపు కింద ఉన్న స్విట్జర్లాండ్ బంగారంపై కొత్త టారిఫ్ వల్ల ప్రపంచ పసిడి మార్కెట్లో సరఫరా దెబ్బతినే అవకాశం ఉంది. ప్రధానంగా అమెరికా జాబ్ మార్కెట్ బలహీనత, ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రభావం బంగారంపై డైరెక్ట్‌గా పడుతోంది.మన దేశంలో కేవలం నగల కోసమే కాకుండా బంగారాన్ని పెట్టుబడిగా చూసే ధోరణి కూడా పెరిగింది. మన దగ్గర పెట్టుబడి మార్గాల విషయానికొస్తే బంగారంతో పాటు భూమి, ఫిక్స్ డ్ డిపాజిట్లున్నాయి. ఎక్కువ మంది భారతీయుల దృష్టిలో ఉన్న పెట్టుబడి ఆప్షన్లు ఇవే. కాకపోతే బంగారం, ఫిక్స్ డ్ డిపాజిట్ల కంటే భూమిపై పెట్టిన పెట్టుబడికే ఎక్కువ ప్రతిఫలం వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. పాతికేళ్ల క్రితం 10 గ్రాముల బంగారం ధర రూ.4 వేలు. అదే ఇప్పుడు 10 గ్రాముల బంగారం ధర రూ.1,04.000. అంటే 2000వ సంవత్సరంలో 25 తులాలు బంగారం కొనుంటే.. ఇప్పుడు పాతిక లక్షల రూపాయలు అవుతాయి.

# జిఐఎస్, ఐజిఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

### రెవెన్యూ విభాగం సిబ్బందితో సమావేశం నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్





కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ (ఐజిఆర్ఎస్), జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జిఐఎస్) వివరాల ఆధారంగా ఆస్తి పన్ను మదింపు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సిబ్బందిని ఆదేశించారు. గురువారు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ విభాగం సిబ్బంది, అడ్మిన్‌లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ? నగరంలోని ఆస్తి పన్ను మదింపు ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతను సాధించడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలన్నారు. ఇందుకోసం ఐజిఆర్ఎస్ (ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) ద్వారా రిజిస్ట్రేషన్ల ఆధారంగా ఆస్తి వివరాలను పునః పరిశీలించి, ఆస్తి పన్నును సవరించాలన్నారు. అలాగే జిఐఎస్ (జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) ద్వారా భౌగోళిక సమాచారం, స్థల వివరాలు సమన్వయం చేసి ఆస్తి మదింపులో తప్పులు రాకుండా చూడాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది ఈ పద్ధతులపై పూర్తి అవగాహనతో కర్తవ్యనిష్ఠతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. నగర ఆదాయం పెరగడానికి ప్రతి ఆస్తి సరిగ్గా రికార్డు చేయబడాలని, పన్ను వసూళ్లు సమర్థంగా జరగాలని స్పష్టం చేశారు. నగరంలో సుమారు 8 వేల దరఖాస్తులు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, గతంలో వేలంపాటకు పెట్టినప్పటికీ ముందుకు రాని దుకాణాల విషయమై చర్యలు తీసుకోవాలని, వాటికి మరమ్మతులు, వసతులు కల్పించి మళ్లీ వేలంపాటకు పిలవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, వాజీద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



కర్నూలు (శ్రీచక్ర) ఎడ్యుకేషన్:-మెగా డీఎస్సి-2025 నిర్వహణలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కేంద్రాలను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నవ్య సందర్శించారు. విద్యాశాఖ రాష్ట్ర అధికారులు ప్రతాప్ రెడ్డి, అబ్రహం, కర్నూలు జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డిలతో కలసి రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఆరు కేంద్రాలను, అలాగే వెంకటేశ్వర బీఈడీ కాలేజీ,శ్రీనివాస బీఈడీ కాలేజీ లోని వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించారు. వెరిఫికేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్టిఫికెట్ల పరిశీల నిమిత్తం ఏ ఏ ప్రమాణాలు పాటిస్తున్నారన్న విషయాలపై అధికారులతో చర్చించారు. క్యాస్ట్ సర్టిఫికెట్ ధ్రువీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్లైన్ విధానంలో ప్రక్రియ మరింత వేగమతం అవ్వాలని ఆలస్యమయ్యేందుకు అవకాశం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి అనుకున్న సమయంలో పూర్తి చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రక్రియ తీసుకున్నదని వివరించారు. సర్టిఫికెట్ ధ్రువీకరణ సందర్భంగా అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా అధిగమించాలనే విషయాలపై విద్యాశాఖ అధికారులు వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ వేగవంతమయ్యేందుకు ఇంటర్నెట్, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెరిఫికేషన్ బృందాలన్నీ సమిష్టిగా కృషి చేయాలని అనుకున్న సమయానికి పూర్తి చేయాలని తొలిరోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎప్పటికప్పుడు సమస్యలను అధిగమించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వీరుతోపాటు జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రేమికులను మోసం చేసిన దోపిడి ముఠా ఆరెస్టు

### నగదు, బంగారు స్వాదీనం - 4 వ పట్టణ సీఐ విక్రమ్ సింహ

కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కర్నూలు బెంగళూర్ నేషనల్ హై వే -44, జగన్నాతి గట్టుపై వెళ్లే ప్రేమికుల దగ్గరకు వెళ్లి వారి ఫోటో లు, వీడియోలు తీసీ, వారిని బ్లాకు మెయిల్ చేస్తూ వారి నుండి డబ్బు లేదా విలువైన వస్తువులు తీసుకొన్నారు. ఇవ్వని వారిపై "మరణాయుదాలతో చంపుతామని బెదిరించి వారి నుండి, డబ్బు మరియు బంగారు లేదా విలువయిన వస్తువులను బలవంతముగా తీసుకొంటూ, ఎప్పటి లాగే ఈ నెల 19 తేదీన మధ్యాహ్నం షుమారు 2 గంటలప్పుడు పిర్యాది అయిన అమ్మాయి తనకు తెలిసిన అబ్బాయితో రాయలసీమ యూనివర్సిటీకు ఆటో లో వెళు తుండగా, అమ్మాయి, అబ్బాయిలు వెళుతున్న ఆటో ఫాలో అయి హంగౌట్ దాటినా తర్వాత ఆ ఆటోను ఆపారు. అమ్మాయి, అబ్బాయి ఫోటో తీసి, మీ తల్లిదండ్రులకు పంపుతామని, కత్తితో బెదిరించి అమ్మాయి నుండి బంగారు గొలుసు, అబ్బాయి నుండి 2లవశ్రీజీ నగదు ఫోన్ పే చేయించుకొని, జేబులో ఉన్న రూ. 1000/- లాక్కొని తిరిగి రెండు రోజుల తర్వాత అమ్మాయి ఫోన్ కు ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేశారు. అమ్మాయి ఇచ్చిన మొబైలు నెంబర్ ఆధారముగా ముద్దాయిలను గుర్తించి ఈ రోజు ఆ ముద్దాయిలను కర్నూలు-బెంగళూర్ హైవే వే ఉన్న ఖైరా కేఫ్ దగ్గర ఆరెస్టు చేసి వారి నుండి రూ. 10500/- నగదు, బంగారు చైను, ముద్దాయిల మూడు మొబైల్ ఫోన్స్ , ఒక కారు, స్కూటీ, ఒక కత్తి మరియు 5 లీటర్ల నాటు సారాయి లను స్వాదీననీ చేసుకున్నారు. ఆరెస్టు కాబడిన వ్యక్తులు గోర్లగట్ట నాగేంద్రుడు తండ్రి బాలన్న, వయస్సు, 44 సం. ఇంటి నెంబర్ 77-1180, ముజఫర్ నగర్, కల్లూర్ ఏరియా, కర్నూలు. కురువ రమేష్ తండ్రి నారాయణ, వయస్సు, 32 సం. రాలు, లక్ష్మి గార్డెన్స్, బుధావర్ పేట, ప్రస్తుతం ఎ9 కాలనీ, కర్నూలు. దూదేకుల మాలిక్ బాష తండ్రి దూదేకుల పెద్ద మౌలాలి, వయస్సు 30 సం. లు, దిన్నేదేవరపాడు గ్రామము, కర్నూలు మండలం అని చెప్పినారు. పొలిసు వారి మనవి ఏమనగా, పట్టణ శివార్లలో ప్రేమికుల జంటలు గాని, స్త్రీ, పురుషులు గాని వెళ్ళడం గాని, ఏకాంతముగా గడపడం గాని చేయవద్దని, అలా వెళ్లి ఇలాంటి వారి చేతులలో తమ జీవితాలను నాశనం చేసుకొవద్దని, యువత ను హెచ్చరించడమైనది. ప్రజలు ఇలాంటి వారి భారిన పడిన యెడల అట్టి సమాచారం ను టతిజీశ్రీ 112 గానీ, లేదా 91211 01062కు ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వవల సినదిగా కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహ తెలిపారు.



# సిఐటియు పోరాట ఫలితంగా విధుల్లోకి...

డోన్,:-ఆగస్టు 28 (శ్రీచక్ర) సిఐటియు పోరాట ఫలితంగా డోన్ మున్సిపాలిటీలో పనిచేస్తూ మరణించిన మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల కుటుంబ సభ్యులు విధులలో చేరినట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య,కుళ్లాయప్ప అన్నారు.ఈ మేరకు ప్రత్యేకంగా చొరవ చూపిన మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ని మున్సిపల్ కార్యాలయంలోని వారి ఛాంబర్ లో కొత్తగా చేరిన కార్మికులతో కలిసి వెళ్లి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం



వారు మాట్లాడుతూ ఉన్న ఫలంగా కుటుంబ భారం మోస్తున్న పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబాలు అనేక ఇక్కట్లను అనుభవించాయని ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని సిఐటియు అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పోరాట ఫలితంగా ఎట్టకేలకు ఆ కుటుంబాలకు ఊరట లభించడం ఆనందదాయకమ న్నారు.ఇటీవలి కాలంలో కూడా ఇద్దరు కార్మికులు మరణించారని మరో ముగ్గురు కార్మికులు రిటైర్మెంట్ పొందారని వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరామని చైర్మన్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ కూడా ఎంతో కృషి చేశారని వారికి వెంటపడి ప్రాసెస్ ను నడిపించిన వారి సిబ్బందికి సహకరించిన పాలకవర్గానికి అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.పారిశుధ్య కార్మికులు మంగమ్మ చిరంజీవి హరి శివ తో పాటు ఇద్దరు ఇంజనీరింగ్ కార్మికులు కూడా కొత్తగా విధులలో చేరారు.ఈ కార్యక్రమంలో హైమారావు వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ బి. నవ్య



కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): మెగా డీఎస్సి-2025 నిర్వహణలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కేంద్రాలను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నవ్య సందర్శించారు. గురువారం విద్యాశాఖ రాష్ట్ర అధికారులు ప్రతాప్ రెడ్డి, అబ్రహం, కర్నూలు జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డిలతో కలసి రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఆరు కేంద్రాలను, అలాగే వెంకటేశ్వర బీఈడీ కాలేజీ,శ్రీనివాస బీఈడీ కాలేజీ లోని వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించారు. వెరిఫికేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్టిఫికెట్ల పరిశీల నిమిత్తం ఏ ఏ ప్రమాణాలు పాటిస్తున్నారన్న విషయాలపై అధికారులతో చర్చించారు. క్యాస్ట్ సర్టిఫికెట్ ధ్రువీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్లైన్ విధానంలో ప్రక్రియ మరింత వేగమతం అవ్వాలని ఆలస్యమయ్యేందుకు అవకాశం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి అనుకున్న సమయంలో పూర్తి చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రక్రియ తీసుకున్నదని వివరించారు. సర్టిఫికెట్ ధ్రువీకరణ సందర్భంగా అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా అధిగమించాలనే విషయాలపై విద్యాశాఖ అధికారులు వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ వేగవంతమయ్యేందుకు ఇంటర్నెట్, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెరిఫికేషన్ బృందాలన్నీ సమిష్టిగా కృషి చేయాలని అనుకున్న సమయానికి పూర్తి చేయాలని తొలిరోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎప్పటికప్పుడు సమస్యలను అధిగమించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వీరుతోపాటు జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న వైన్ షాపును మరొకచోటకు మార్చండి మహాప్రభు,




ఎమ్మిగనూరు, ఆగస్టు, 28 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని కూరగాయలు మార్కెట్ దగ్గర నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో వైన్ షాపును ఏర్పాటు చేయడంతో అక్కడ మార్కెట్ కు వచ్చే మహిళలకు, అక్కడే ఉన్న విద్యాసంస్థలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నదని పేర్కొన్నారు.నిరంతరం కూరగాయల మార్కెట్ కు వచ్చే ప్రజలు, మహిళలు ఎక్కువగా రద్దీగా ఉండే ప్రాంతంలో తిరుగుతుంటారని తెలిపారు. అక్కడే వైన్ షాప్ పెడితే నిత్యం మహిళలకు,మరియు విద్యార్థినులకు, వాహనదారులకు ,చిన్న వ్యాపార్థస్తులు మందు బాబులు బెడద ఎక్కువగా ఏర్పడుతుందని పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాబట్టి ఎక్స్చేంజ్ పోలీస్ శాఖ అధికారులు అర్థం చేసుకొని మరొక చోటికి తరలించాలని పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, టి యు సి ఐ జిల్లా నాయకులు మాణిక్యం,ఎక్చేంజ్ సీఐ కి వినతిపత్రం అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల మార్కెట్కు ఇరుకు రోడ్లు, నిత్యం రద్దీ ఉండే ప్రాంతంలో మహిళలు మార్కెట్ కు కూరగాయల కొనుటకు నిత్యం రద్దీ ఉండే ప్రాంతంలో మరియు విద్యార్థులను పాఠశాలలకు వెళ్ళే ప్రాంతం అక్కడ వైన్ షాపును ఏర్పాటు చేయడం వలన మందుబాబులు అక్కడే మద్యం సేవించి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తారని తెలిపారు.అందులో వాహనదారులు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు.ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఇప్పటికే పట్టణంలోని చాలా వరకు జననీవాసాల మద్యలో వైన్ షాపులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రజాభిప్రాయం మేరకు వైన్ షాప్ ను మరొకచోటికి మార్చే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ పట్టణ నాయకులు స్వామి,ఈశ్వర్, అభి, టీయూసీఐ నాయకులు అబ్దుల్ భాష,వెంకటేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# డోన్ లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ స్త్రీ శక్తి ర్యాలీ ఘన విజయం

## శ్రీమఠంలో వినాయక చవితి వేడుకలు - మంత్రాలయంలో కొలువుదీరిన గణనాథులు



మంత్రాలయం ,ఆగస్టు 28, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వినాయక చవితి పండుగ సందర్భంగా పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు గణనాథుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు వినాయక చవితి ని పురస్కరించుకొని శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్నికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. సంస్థన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు పూజలు చేసి ధూప దీపా నైవేద్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతులు భక్తులకు మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. వాడవాడలా గణనాథులు : వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని రామచంద్రనగర్ , రాఘవేంద్రపురం కాలనీ , సుజాయింద్ర నగర్ , ఎంటిఆర్ ,పాత ఊరు , నది తీర ప్రాంతాల్లో మండపాల్లో కొలువుదీరిన గణనాథుడు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చాడు. ముందుగా వినాయక మండపాల గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక మండపాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలరించారు. అలాగే మండలంలోని మాధవరం , మాలపల్లి , వగరూర్ , సూగురు , చెట్నెహాళ్ళి , తుంగభద్ర , రాంపురం తదితర గ్రామాల్లో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రేపు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

### పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం
### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంట లకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమంజరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చన్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.


## ఎరువుల దుకాణాలలో తనిఖీలు



మంత్రాలయం, ఆగస్టు 28,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న పంచముఖి ఎరువుల దుకాణాలను మంత్రాలయం తహసిల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ తో కలిసి గురువారంతనిఖీలు చేపట్టారు. ముందుగా దుకాణాల దస్త్రాలను పరిశీలించారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యూరియా అందజేయాలని , పక్కదారి పట్టిస్తే చర్యల తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

## యస్ సి మరియు యస్ టి చట్టం పై అవగాహన సదస్సు

కర్నూలు (శ్రీచక్ర). :-ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు ఐఐఐటీ డీఎం రిజిస్టర్ రాజ్ కుమార్ మాంజ్హివాల్ ఆధ్వర్యంలో కర్నూలు సిబిఐ జిల్లా జడ్జి శోభా రాణి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి .లీలా వెంకట శేషాద్రి, తాండ్రపాడు నందు గల ఐఐఐటీ డీఎం నందు నూతన విద్యార్థుల కు చట్టాలపై అవగాహన కల్పించారు. శోభా రాణి జడ్జి మాట్లడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరం లీలా వెంకట శేషాద్రి జడ్జి మాట్టాడుతూ పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కాలేజీ డీన్ సత్తిబాబు మరియు ప్రొఫెసర్ లు విద్యార్థులు పాల్గొన్నారు.



### 10 వేల మంది మహిళలతో భారీ ర్యాలీ
### సీఎం బాబు హామీలు రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ సక్సెస్
### ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి






డోన్, ఆగస్టు 28(శ్రీచక్ర): డోన్ పట్టణంలో సూపర్ సిక్స్ ? సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ శక్తి పథకం క్రింద తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు గురువారం దాదాపు 10 వేల మంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమైక్యాంధ్ర కట్ట వద్ద సభ కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు కావడంతో అవి రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ హిట్ అయ్యాయి. ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు సూపర్ సిక్స్ పథకాలలో ఐదు పథకాలను విజయవంతంగా అమలు చేశారు. అందుకే ఈరోజు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను ఘనంగా జరుపుకుంటున్నాం" అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అమలు అవుతున్న ముఖ్యమైన పథకాలు:వృద్ధులకు నెలకు ?4000 పెన్షన్. ప్రతి సంవత్సరం మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు. తల్లికి వందనం పథకం. రైతులకు అండగా అన్నదాత సుఖీభవ. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి). ఇప్పటికే ఈ ఐదు పథకాలు అమలు అవుతున్నాయని, ముఖ్యంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలందరికీ ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించే వీలు కల్పించడం గొప్ప నిర్ణయం అని అభివర్ణించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు, ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచి గెలిపించాలని ఎమ్మెల్యే గారు కోరారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని ఇవ్వడమే కాకుండా సమాజంలో మరింత గౌరవాన్ని కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. స్త్రీ శక్తి విధానాన్ని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం ద్వారా అమలు చేస్తోంది. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, అలాగే ట్రాన్స్ జెండర్లు కూడా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని పొందుతున్నారు. మొత్తం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతం ఉన్న ఐదు రకాల బస్సుల్లో ? పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ ? మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇందుకోసం ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్, రేషన్ కార్డు చూపించడం సరిపోతుంది. బస్సులో ఎక్కిన వెంటనే మహిళలకు జీరో ఫేర్ టికెట్లు జారీ చేయబడతాయి. ఆ టికెట్లపై ప్రత్యేకంగా స్త్రీ శక్తి అనే ముద్రణ ఉంటుంది. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా, వాటిలో 8,458 బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఈ పథకం కోసం ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.162 కోట్ల భారం పడుతుంది. సంవత్సరానికి ఇది సుమారు రూ.1,942 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది అని తెలిపారు. ప్రతిరోజూ రాష్ట్ర వ్యాప్తంగా సగటున 25 లక్షల మహిళలు, బాలికలు ఈ స్త్రీ శక్తి ఉచిత ప్రయాణ పథకం ద్వారా లబ్ధి పొందబోతున్నారు. ఇది మహిళలకు ఆర్థికంగా మేలు చేయడమే కాకుండా, వారి ప్రయాణ అవసరాలను తీరుస్తూ, నిజమైన సాధికారత వైపు తీసుకువెళ్తుంది" అనంతరం డోన్ మెప్మా అర్బన్ పరిధిలోని 296 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.250.75 కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడినాయి. అలాగే డోన్ రూరల్ పరిధిలోని 1122 స్వయం సహాయక సంఘాలకు రూ.104.34 కోట్ల రూపాయలు విడుదల అయినా మెగా చెక్కును సంబంధిత మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ నిధులు మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు దోహదం చేస్తాయి అని తెలిపారు. చివరిగా ప్రతిజ్ఞ చేసి సభను విజంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం:రాష్ట్ర మంత్రి టి.జి భరత్



కర్నూలు, ఆగస్టు 28 (శ్రీచక్ర): ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డీఎస్సీ పోస్టుల భర్తీపై మంత్రి టి.జి భరత్ ఒక ప్రకటన విడుదల చేశారు. పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించామని, ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డామని పేర్కొన్నారు. అయితే యువత బాగుపడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్నామన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.

## పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి


### పలు కాలనీలలో పార్కుల పరిశీలన
### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): కర్నూలు నగరంలోని పలు కాలనీలలో అభివృద్ధి నోచుకోని పార్కులను పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల పార్కులను పరిశీలించారు. సి. క్యాంప్ ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ పార్క్, మద్దూరి నగర్ పార్క్, బిర్లా కాంపౌండ్ పార్క్, వీనస్ కాలనీ పార్క్-2 (ఖేలో ఇండియా), ప్రేం నగర్ పార్క్, ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రాంగణం, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ పార్క్, ఎల్ఐసి కాలనీ పార్క్‌లను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. నగరపాలక సాధారణ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్) ఫండ్స్, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) నిధులతో ఆరు పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ఎన్‌క్యాప్ నిధులతో నూతన డివైడర్లపై పచ్చదనం పెంపు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. పౌరులు విహరించడానికి, పిల్లలు ఆడుకోవడానికి అనువుగా పార్కులను అభివృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పార్కుల్లో పచ్చదనం పెంపు, కూర్చునే సదుపాయాలు, లైటింగ్, శుభ్రత వంటి అంశాలపై అధికారులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా "ఖేలో ఇండియా" ప్రతిపాదనల కింద వచ్చే పార్కులు, స్టేడియంలను త్వరితగతిన అభివృద్ధి చేయాలని కమిషనర్ ఆదేశించారు. పార్కులు, స్టేడియంల అభివృద్ధి ద్వారా కర్నూలు నగరం మరింత అందంగా, పచ్చదనంతో, ఆరోగ్యకంమైన వాతావరణం కలిగిన నగరంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్.ఇ. శేషసాయి, ఎం.ఈ. మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏ.డి. విజయలక్ష్మి, డిఈలు గంగాధర్, క్రిష్ణలత, గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఏ.ఈ. భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు మక్కువతో నగరపాలక మేనేజర్



కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్న రాముడుకి తెలుగు భాషపై ప్రత్యేకమైన అభిమానం ఉంది. ఆయన సంతకాలు, తపాలా, మార్గదర్శకాలు, అన్నింటినీ తెలుగులోనే రాస్తారు. నేటి కాలంలో అధికార భాషగా ఆంగ్లం ఎక్కువగా వాడుతున్నా, చిన్నరాముడు మాత్రం తన మాతృభాషకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేకత సాధించారు.ఆయన ఈ అలవాటు సహచర ఉద్యోగుల్లోనూ ఒక మార్పు తీసుకొచ్చింది. కార్యాలయంలో పత్రాలు, నోటీసులు తెలుగులో రావడానికి ప్రోత్సాహం లభిస్తోంది. ప్రజలు సులభంగా అర్థం చేసుకునేలా అధికారిక సమాచారాన్ని తెలుగులో అందించడం ఆయన ముఖ్యలక్ష్యం.శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని చిన్న రాముడు చెప్పిన మాటలు ఇవి మన మాతృభాషను వాడటం కేవలం భాషాభిమానం మాత్రమే కాదు, అది మన సంస్కృతికి గౌరవం. అధికారికంగానూ, వ్యక్తిగతంగానూ తెలుగు వినియోగం పెరిగితే, భవిష్యత్ తరాలకు మంచి మార్గం చూపినట్లవుతుంది. తెలుగు భాషపై చూపుతున్న ఈ మక్కువతో చిన్న రాముడు, ఒక అధికారి కృషి ఎంతటి మార్పు తీసుకురాగలదో నిరూపిస్తున్నారు. ఆయన ఆచరణ సహచరులకు ప్రేరణగా, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## పాతికేళ్లుగా కళారాధన సాంస్కృతిక సేవలు ప్రశంసనీయం

### మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్



నంద్యాల ఆగస్టు 28- కళారాధన సాంస్కృతిక సంస్థ 24 సంవత్సరాలుగా నిరంతరంగా విద్యార్థుల కోసం పోటీలు నిర్వహిస్తూ, కళల వైభవానికి సేవలందిస్తున్నదని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు.శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మాతృభూమికి కళార్చన పోటీల వివరాలతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? "కళారాధన కృషి వల్ల నంద్యాల కళా వైభవం దేశవ్యాప్తంగా ప్రతిష్ట పొందింది. డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవికృష్ణ సేవలు అభినందనీయం" అని అన్నారు.మంత్రి ఫరూక్ తెలిపిన దాని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం కళా, సాహిత్య రంగాన్ని ప్రోత్సహిస్తూ కళారత్న, ఉగాది, కందుకూరి, నంది పురస్కారాలు పునరుద్ధరించినట్లు చెప్పారు.కళారాధన నిర్వాహకులు మాట్లాడుతూ? ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుండి 14 వరకు మూడు వయసు కేటగిరీల్లో విద్యార్థులకు విభిన్న సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నామని,ఈపోటీలను మహాకళాకారుడు నందమూరి తారకరామా రావు కు అంకితం చేస్తున్నామని తెలిపారు.పోటీలలో వ్యాసరచన, వక్తృత్వం, కవితా రచన, పాటలు, నృత్యాలు, నాటికలు, మిమిక్రీ, క్విజ్, చిత్రలేఖనం తదితర విభాగాలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో కళారాధన ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
శుక్రవారం ఆగష్టు 29 2025

# చెందోడు లో స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత



కోట ఆగస్థు 28 (శ్రీ చక్ర) : కోట మండలంలోని చెందోడు పంచాయతీలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సహకారంతో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో పాత రేషన్ కార్డుల స్థానంలో మంజూరు చేయబడిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రేషన్ కార్డు దారులకు నూతనంగా తయారుచేసిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. టిడిపి నాయకులు తిరుపతి జిల్లా కార్య నిర్య వక కార్యదర్శి వాకా.విజయ భాస్కర్ రెడ్డి ఆధ్యారంలో నీలం సురేంద్ర రెడ్డి,టిడిపి బూత్ కన్వీనర్ చల్లా. రమణయ్య,చల్లా.వెంకటేశ్వర్లు,సీనియర్ టీడీపీ నాయకులు మొగిలిగుంట.వెంకటేశ్వర్లు,కే ఎస్ ఎస్ సభ్యులు టిడిపి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో అన్నదానం.., కార్యక్రమంలో వినాయక యూత్ సభ్యులు శివ కోటేశ్వరరావు. కట్టా,గోపి సారిక దంపతుల ఆధ్వర్యంలో...,



కోట ఆగస్టు 28 (శ్రీ చక్ర): కోట మండల కేంద్రంలోని కోట క్రాస్ రోడ్డు సమీపంలో వినాయక యూత్ శివ కోటేశ్వరరావు.కట్టా,గోపి సారిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా వినాయక చవితి పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ.ఈ ఏడాది గత రెండు రోజులుగా కోట క్రాస్ రోడ్డు వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం.ప్రతిఏటా వేలాదిమందికి అన్నదానం చేస్తున్న వినాయక యూత్ సభ్యులను స్థానిక ప్రజలు అభినందిస్తూ వారు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని ఈ కార్యక్రమాన్ని దశాబ్ద కాలానికి పైగా చేస్తున్నామని భవిష్యత్తులో సైతం అందరి సహకారంతో కొనసాగిస్తామని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ వినాయక చవితి సందర్భంగా వినాయకుని బొమ్మను 25వేల రూపాయలుకు కొనుగోలు చేసి కట్టా.శివ కోటేశ్వరరావు, గోపిసారిక దంపతులు దాతలగా నిలబడ్డారు.అదేవిధంగా ఈ కార్యక్రమం నిర్వాహకులు కట్టా వెంకటేశ్వర్లు,విజయమ్మ లు పూర్తి బాధ్యతలు వహించారు.


## ప్రహరీ గోడ నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): నగరంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న పురాతన ఎల్లమ్మ ఆలయ ప్రహరీ గోడ పునర్నిర్మాణ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గురువారం పురాతన ఎల్లమ్మ ఆలయం ప్రహరీ గోడ పునర్నిర్మానానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకుడు ప్రతాపరెడ్డి తోపాటు శివ, స్థానిక నాయకులు తెలుగు మహేష్, తిమ్మారెడ్డి, వీరప్ప, సాయినాథ్ ,తో పాటు బజరంగ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలని ఆలయ కమిటీ ప్రతినిధులకు సూచించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి పను సలహాలు సూచనలను ఆయన అందజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## వినాయుకుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి :మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి టీజీ వెంకటేష్

కర్నూలు, ఆగస్టు 28(శ్రీచక్ర): కర్నూలు మండల పరిధిలోని ఈ తాండ్రపాడు వద్ద ఉన్న టిజిబి గ్రూప్ పరిశ్రమల్లో భాగమైన ఎస్ ఆర్ ఎ ఎ సి, ఎస్ ఆర్ హెచ్ హెచ్ ఎల్ పరిశ్రమలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను టీజీవి గ్రూపు సంస్థల అధినేతలైన రాజ్యసభ రాజ్యసభలు టీజీ వెంకటేష్ ,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ లు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పరిశీలన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ లతోపాటు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి ముందుకు రండి

## నేత్రదాన ప్రతిజ్ఞాపత్రం పై సంతకం చేసిన జిల్లా కలెక్టర్






తిరుపతి,ఆగస్టు 28(శ్రీచక్ర):స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేత్రదానానికి సంబంధించిన ప్రతిజ్ఞా పత్రం పై నేత్రదానానికి స్వచ్ఛందంగా అంగీకారం తెలుపుతూ సంతకం చేసి ఎస్వీ మెడికల్ కాలేజ్ మరియు రుయా ఆసుపత్రి నేత్ర విభాగపు అధిపతికి అందించారు.జిల్లా కలెక్టర్ తో పాటు వారి తండ్రి నేత్రాలను సైతం వారి మరణాంతరం అందించేలా ప్రతిజ్ఞా పత్రం పై సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ..నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరికి కంటిచూపు లభిస్తుందన్నారు. అందుకనే తాను,తన తండ్రి గారి నేత్రాలను సైతం తమ మరణానంతరం ఐ బ్యాంకుకు అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగిందన్నారు.పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స చేయడం ద్వారా తిరిగి పొందవచ్చునని, ఇందుకుగాను దానం చేయబడిన నేత్రం ద్వారా కార్నియా మార్పిడి చేయబడుతుందన్నారు. కావున నేత్రదానానికి సంబంధించి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వవచ్చునన్నారు. అలాగే నేత్రదానాన్ని కుటుంబం సంప్రదాయంగా చేసుకోవాలని తద్వారా మరో ఇద్దరికి కంటి చూపును అందించే అవకాశాన్ని కల్పించినట్లు అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నేత్రదాన విశిష్టతను తెలుసుకుని,తాము నేత్ర దానం చేయడమే కాకుండా తమ తోటి వారిని సైతం మరణానంతరం వారి నేత్రాలను దానం చేసేలా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్. బాలకృష్ణ నాయక్, ఎస్.వి.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాధా, ఎస్వి మెడికల్ కాలేజ్ మరియు రుయా ఆస్పత్రి కంటి విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్.పి ఏ ఎస్ చలపతి రెడ్డి,ఐ బ్యాంక్ టెక్నీషియన్ రమేష్, ఇతర అధికారులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉల్లి, పత్తి పంటలను పరిశీలించిన వైకాపా నేతలు,





ఎమ్మిగనూరు, ఆగస్టు 28 (శ్రీ చక్ర):-నందవరం మండల పరిధిలోని రైతులు సాగు బడి చేసిన పంట పొలాలనీ అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతుల పత్తి, ఉల్లి,మిర్చి పంటలను పరిశీలించడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు విస్తృతంగా పర్యటించారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి సమన్వయంతో, మండల పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, జిల్లా డాక్టర్స్ విభాగ ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి, జిల్లా భూత్ కమిటీ సభ్యుడు రమేష్, నియోజకవర్గ ఆర్.టి.ఐ అధ్యక్షుడు రాజా శరత్ గురూజాల, రాయిచోటి గ్రామాల్లో రైతులను కలుసుకున్నారు.రైతులు ఈ సందర్భంగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ ఒక్క ఎకరాకు రూ.70 వేల నుండి రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టినా కూడా పంటలు సగం కూడా పండలేదని తెలిపారు. భారీ వర్షాల కారణంగా పంటలు పాడైపోయాయని, ఉల్లి ధర క్వింటాకు రూ.500కే పరిమితమైందని వాపోయారు. ఉల్లికి గిట్టుబాటు ధరలు లేక అప్పుల బారిన పడ్డామని, తక్షణ సాయం అందించకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని అన్నదాతలు తెలిపారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని వైకాపా నేతలు విమర్శించారు. భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రతి రైతుకు తక్షణ సహాయం కింద పరిహారం ప్రకటించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.రైతులు విత్తనాలు, ఎరువులు, పీచు కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారు. కానీ గిట్టుబాటు ధరలు ఇవ్వక రైతులను అప్పుల బారిన పడేలా చేశారు అని మండిపడ్డారు.అలాగే వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా నిధులు జమ చేయించేవాళ్లం. పంటలు నష్టపోతే వెంటనే పరిహారం అందించే విధానం అమలు చేసేవాళ్లం కానీ టీడీపీ పాలనలో సుఖీభవ పథకం కింద రైతులను తీవ్రంగా వంచించారని తెలిపారు.ఈ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు చిన్న రాముడు,మండల యువజన అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి,సర్పంచ్ వీరాస్వామి,ఉప సర్పంచ్ రామలింగడు,నరసింహ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,నరసింహ రెడ్డి,నాగరాజు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.యండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి: సిబిఐ న్యాయమూర్తి శోభారాణి





కర్నూలు లీగల్, ఆగష్టు 28 (శ్రీ చక్ర): ఫోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కర్నూలు సిబిఐ కోర్టు న్యాయమూర్తి శోభారాణి అన్నారు. గురువారం బి.తాండ్రపాడులోని ట్రిపుల్ ఐటీ కళాశాలలో ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కర్నూల్ సిబిఐ కోర్టు న్యాయమూర్తి శోభారాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబిఐ కోర్టు న్యాయమూర్తి శోభారాణి మాట్లాడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డీన్ సత్తిబాబు, ప్రొఫెసర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కొరత సృష్టిస్తున్న ఫర్టిలైజర్ షాప్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్,




ఎమ్మిగనూరు, ఆగస్టు, 28( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ఫర్టిలైజర్ షాప్ దుకాణ యజమానులు యూరియా కొరత సృష్టించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణమే అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకొని ,దుకాణాలను సీజ్ చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ అధికారి జగదీష్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ఫర్టిలైజర్ షాప్ దుకాణ యజమానులు యూరియా కొరత సృష్టించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు సరుకు ఒకచోట, మరొకచోట గోడౌన్లలో యూరియాను నిలువ చే సి ంచుతున్నారని తెలిపారు.వ్యవసాయ అధికారులు కేవలం ఫర్టిలైజర్ షాప్ దుకాణాల మీద మాత్రమే దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కానీ దుకాణ యాజమాన్యాలు మరొకచోట గోడౌన్లలో యూరియాను నిల్వ ఉ ంచారని, వాటిపై తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరికొన్ని చోట్ల ఫర్టిలైజర్ షాప్ దుకాణాల వారు యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని గోడౌన్లలో తనిఖీలు నిర్వహించి ,యూరియా కృతిమ కొరత సృష్టించిన దుకాణా దారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, యూరియాను అధిక ధరలకు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే వారి యొక్క దుకాణ లైసెన్సును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాలరాజు,బాబు,మాలమహానాడు రాష్ట్ర నాయకులు ఎం.నరసన్న తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన దివ్యాంగుల పించన్లను వెంటనే పునరుద్దరించాలి

## అధికారులకు వైఎస్సార్సీపీ నాయకుల వినతిపత్రాలు సమర్పణ

ఆత్మకూరు .ఆగస్టు 28. శ్రీ చక్ర.ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగుల పించన్లను వెంటనే పునరుద్దరించాలని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎంపీడీఓలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధివంచితులైన దివ్యాంగుల పట్ల మానవతా దృక్పదంతో ఉండాల్సింది బదులు వారిని తీవ్రంగా వేధిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష దివ్యాంగుల పించన్లను తొలగించడం అత్యంత అన్యాయమని పేర్కొన్నారు.విధి వంచితులైన దివ్యాంగులు ప్రభుత్వం వారు ఇచ్చే పించను పైనే ఆధారపడి జీవిస్తున్నారని, ఈ పించను మీదే వారి బతుకు ఈడుస్తున్నారని, అలాంటి వారికి పించన్లు కత్తిరించడం దారుణమని అన్నారు. దివ్యాంగులు తమ రోజువారీ జీవనం కోసం పించన్లపైనే ఆధారపడుతున్నారు కాబట్టి ఈ పించన్ల తొలగింపు వల్ల వారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.వైద్యం, ఆహారం, ఇతర ప్రాధమిక అవసరాలకు పించను నగదు ఇప్పటి వరకు ఆసరాగా నిలిచేది, ఇలాంటి వారి పించను తొలగించడంతో వారు డబ్బులకు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని,



దివ్యాంగులు ఇప్పటికే సమాజంలో అనేక సవాళ్లను, అవమానాలను ఎదుర్కొంటూ వాటిని అధిగమిస్తూ జీవనం సాగిస్తున్నారని, పించను తొలగింపు వారి జీవన ప్రమాణాలను మరింత దిగజార్జి సామాజిక అసమానతను పెంచుతోందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దివ్యాంగుల కోరిక మేరక ఒక నిర్ణీత షెడ్యూల్ ప్రకారం సదరం క్యాంపులు పెట్టి వైద్యులతో అన్ని పరిశీలినలు చేయించి పించన్లు ఏర్పాటు చేశారు. పించన్ల తొలగింపునకు సంబంధించి సరైన కారణాలు, సమాచారం దివ్యాంగులకు అందించలేదు. 80 శాతానికి పైగా వైకల్యం కళ్ల ముందు కనిపిస్తున్నా సరే పించను కట్ చేయడం తీవ్ర విచారకరమని, తొలగించిన దివ్యాంగుల పించన్లను తక్షణమే పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాలన్నారు. అర్హులైన ఏ ఒక్క లబ్దిదారుకూ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

# అందరూ మిత్రులే...

విజయవాడ, ఆగస్టు 28, ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ నేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్న బీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారంభమయిన దోస్తీ నేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గా వ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది. 2024లో తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి ఇక గత పదేళ్ల నుంచి ఏ ఎన్నికలో ఏ ఫలితం వచ్చినప్పటికీ, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అవసరమైన సమయంలో టీడీపీ, వైసీపీలు నేరుగానే మద్దతు ప్రకటిస్తూ వస్తున్నాయి. ఒరకంగా చూడాలంటే టీడీపీ, వైసీపీలు రెండూ బీజేపీని శత్రువుగా చూడటం లేదు. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ కు మాత్రం దగ్గరయ్యే ప్రయత్నం చేయడం లేదు. అందుకే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ, అలాగే కేంద్ర ప్రభుత్వం ఆమోదించే ప్రతి బిల్లును కూడా సమర్థించే పరిస్థితులు వచ్చాయి. అందుకే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి శత్రుపార్టీ అంటూ ఏమీ లేదు. అందరూ మిత్రులే. అదే పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో మాత్రం ఇటు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్, అటు జాతీయ పార్టీ కాంగ్రెస్ వ్యతిరేకంగా ఉండగా, ఏపీలో మాత్రం భిన్నమైన రాజకీయ పరిస్థితులున్నాయి. భవిష్యత్ లోనూ ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయి. ఎవరు అధికారంలోఉన్నా,ప్రతిపక్షంలోఉన్నాసపోర్టుమాత్రం బీజేపీకి ఇవ్వడం మాత్రం ఇక్కడ రివాజుగా మారింది. తాజాగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ వైసీపీ మద్దతు పలకడంతో మరొకసారి ఇది చర్చనీయాంశంగా మారింది.

# పెద్దిరెడ్డికి షాక్...

తిరుపతి, ఆగస్టు 28, ఏపీ ప్రభుత్వం సంచలనం నిర్ణయ తీసుకుంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాధవ రెడ్డికి షాకిచ్చింది. ఆయన వలసపల్లెలో ఎసైన్డ్ భూములను ఆక్రమించారని, నిషేధిత జాబితాలోని భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చర్యలు తీసుకున్నారు. మాధవ రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని కలెక్టర్ గుర్తించారు.. జూన్ 25న విచారణకు ఆదేశించారు. విచారణలో కొన్ని విషయాలు బయటపడ్డాయి.మాధవ రెడ్డి కుమారుడు వంకిరెడ్డి మోనిష్‌కుమార్‌రెడ్డి పేరు మీద 3.34 ఎకరాలను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు విచారణల తేలింది. ఇది సర్వే నెంబర్ 546/1లో జరిగింది.. అలాగే సర్వే నెంబర్ 546/2లో 5.38 ఎకరాలను మాధవ



రెడ్డి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అక్కడ కల్యాణ మండపం, హోటల్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ విషయాలన్నీ విచారణలో తేలాయని కలెక్టర్ తెలిపారు. ఈ భూములను అప్పటి కలెక్టర్ అనుమతి లేకుండానే ఫ్రీహోల్డ్ చేశారని, అఖ పట్టా షరతులను ఉల్లంఘించారని విచారణలో తేలిందట. 'రద్దు చేసిన రిజిస్ట్రేషన్ భూముల వివరాలను నిషేధిత ఆదేశాల పుస్తకంలో నమోదు చేయాలి' అని మదనపల్లె మండల తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.ఈ క్రమంలో మాధవ రెడ్డికి సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మంగళవారం జిల్లా రిజిస్ట్రార్‌ను కలిసి ఈ విషయమై మాట్లాడారు. అలాగే ఆ భూములపై ఎలాంటి లావాదేవీలు జరగకుండా చూడాలని.. నివేదిక సమర్పించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కోరారు. వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేసి, ఆ భూములను ప్రభుత్వ భూములుగా లేదా అసైన్డ్ భూములుగా గుర్తించాలని సూచించారు. మాధవ రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు, బినామీల పేర్ల మీద ఉన్న భూములను కూడా గుర్తించే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మాధవ రెడ్డి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలు తగలబెట్టిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. మాధవ రెడ్డి భూములపై కలెక్టర్ చర్యలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## వాడవాడలా వెలసి పూజలందుకుంటున్న గణనాథులు

**పెద్ద ఎత్తున తరలివచ్చి వినాయకుని పూజలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు**

**మండపాల దగ్గర పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు**

బద్వేలు ,వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బద్వేలు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో గ్రామ గ్రామాన గణనాథులను బుధవారం నెలకొల్పారు. విఘ్నాలను తొలగించే గణపయ్యలను ఏర్పాటుచేసిన ఆయా మండపాలలో ఉదయం నుండే పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలను పోటాపోటీగా ఏర్పాటు చేశారు అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అన్నిచోట్ల ఉదయం నుండే పెద్ద ఎత్తున పూజలు నిర్వహించడంతోపాటు ఆయా మండపాల దగ్గర ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన కార్యక్రమాలను రాత్రికి అల్పాహారం పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి కాయ కర్పూరాలు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండడం జరుగుతుంది. వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు అన్న ప్రాంతాలలో గణనాథుని నిర్వహించారు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహిలతో స్వామి వారిని దర్శించుకునేందుకు కోసం స్థానికంగా ఉన్న మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీధి వీధికి ఓ బొజ్జ గణపయ్యను నిలిపి స్వామివారికి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నా రు.

# జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో 100 టీఎంసీల నీటి నిల్వలు

**జిల్లా సాగునీటి రంగంలో ఇది నూతన అధ్యాయం**
**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**




ఆత్మకూరు .ఆగస్టు 28 . శ్రీ చక్ర. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టిఎంసిల నీరు నిల్వ ఉండడం నెల్లూరుజిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలోని ప్రధాన జలశయాలైన సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 90 నుంచి 100 టీఎంసీల సమృద్ధి నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఇది రైతాంగానికి, జిల్లా ప్రజలకు శుభపరిణామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో వున్నట్లు మంత్రి వివరించారు. దాదాపు ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు సత్యవేడు, శ్రీకాళహస్తిని కలుపుకొని మొదటిపంటకు దాదాపు ఆరు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్లు చెప్పారు. సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్లు అందించినా ఇంకా మిగులు నీరు ఉన్నాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు శ్రీకాళహస్తి కలిపి రెండోపంటకు ఐదు లక్షల 24 వేల ఎకరాలకు, ఒక్క నెల్లూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్లు ఇచ్చినట్లు చెప్పారు. రెండో పంట చివరి దశకు వచ్చిందన్న మంత్రి, మరో 20 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయని చెప్పారు. సోమశిల జలాశయంలో 59 టీఎంసీలు, కండలేరు, తెలుగు గంగలో 35 టీఎంసీల నీళ్లు నిల్వ వున్నట్లు చెప్పారు. ఒక్క చుక్క నీరు కూడా వృథా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రైతన్నలు కూడా ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకోవాలి గాని అనవసరంగా వృథా చేయకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రంలోకి ఒక్క చుక్క నీరు కూడా వృధాగా పోకూడదని ప్రాజెక్ట్ లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ వర్షాకాలంలో వచ్చే వర్షాల వల్ల ఈ రిజర్వాయర్లు అన్ని సమృద్ధిగా నీటిని నింపడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కృష్ణ,గోదావరి, పెన్నా నదుల అనుసంధానం చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నదుల అనుసంధానికి దాదాపు 84 వేల కోట్ల రూపాయల నదుల అనుసంధానానికి ఖర్చవుతుందన్నారు. సరిహద్దు రాష్ట్రాలతో కూడా నీటి ప్రాజెక్టుల విషయమై సీఎం చర్చిస్తున్నారని మంత్రి చెప్పారు. అతి త్వరలోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పూర్తవుతుందన్నారు. త్వరలోనే బనకచర్ల ప్రాజెక్టు కూడా వినియోగంలోకి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలకు సమృద్ధిగా నీరు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవచౌదరి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**100 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం.**

ఆత్మకూరు .ఆగస్టు 28 . శ్రీ చక్ర. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 83.34 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 2024 ఆగస్టు నుంచి ఇప్పటివరకు ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 381 కుటుంబాలకు 4.20 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందించి, ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా



నిలిచినట్లు చెప్పారు. ఆత్మకూరులో వున్న 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కూడా 250 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో కూడా ప్రభుత్వ ఆసుపత్రులను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.జిల్లాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు రూ.12.80కోట్లు నిధులు మంజూరుడిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి ఆనం.రాష్ట్రంలో గ్రామపంచాయతీ బలోపేతంపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టించారని మంత్రి ఆనం చెప్పారు. జిల్లాలోని 40 గ్రామపంచాయతీలకు నూతన భవనాలను డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క గ్రామపంచాయతీ భవనానికి రూ. 32 లక్షల చొప్పున జిల్లాలో సొంత భవనాలు లేని గ్రామపంచాయతీలకు 12.80కోట్లు నిధులను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంజూరు చేయడం పట్ల మంత్రి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి 50కోట్లను కూడా డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు మంత్రి ఆనం చెప్పారు.

# తెలుగు తమ్ముళ్ల ఫైర్

విశాఖపట్టణం, ఆగస్టు 28, అడారి ఆనంద్ కుమార్.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు. కాషాయ కండువా కప్పుకున్న ఆరు నెలల్లోనే? అది కూడా ఎలాంటి సంఘ్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడం కమలదళంలో కొత్త ట్రెండ్. ఇప్పుడీ పరిణామం బీజేపీ కంటే టీడీపీ వర్గాల్లోనే ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. కారణం, రాజకీయంగా చెక్ పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను లాబీయింగ్ ద్వారా తిప్పికొట్టడంలో ఆనంద్ సక్సెస్ అవ్వడమేనంటున్నారు. టీడీపీతో ఆడారి ఫ్యామిలీది మూడున్నర దశాబ్దాల అనుబంధం. ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు విజయ విశాఖ కో ఆపరేటివ్ డెయిరీ చుట్టూ తిరుగుతుంటాయి. ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసేది టీడీపీ హైకమాండ్ అయినా తెరవెనుక వ్యూహాలను అమలు చేసి పార్టీకి విజయాలను అందించడంలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ అడారి తులసీరావుది కింగ్ మేకర్ ఇమేజ్. మాడుగుల, చోడవరం, పెందుర్తి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో రైతులు, పాల డెయిరీ సంఘాలతో ఉన్న నెట్ వర్క్ కారణంగా? అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఆయన లాబీయింగ్ చేసేవారనేది టీడీపీ వర్గాల టాక్. ఈ కారణంతోనే డెయిరీ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల మీద 2004 ? 2009 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిర్వహించింది.అయితే, ఆ నివేదికలు., యా జమాన్యంపై తీసుకున్న చర్యలు బహిర్గతం కాకపోగా అసలు చర్చల్లోకి రావడం మానేసి చాలా కాలం అయింది. ఈ పరిస్థితుల్లో.. 2019ముందు తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ పాలిటిక్స్ ప్రారంభించారు తులసీరావు కుమారుడు అడారి ఆనంద్ కుమార్. తండ్రి కేవలం తెర వెనక రాజకీయం చేయగా.. ఆనంద్ మాత్రం ఆన్ స్క్రీన్ ఎంటరైపోయారు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ సీట్లో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారాయన. రాజకీయ కుటుంబం, సామాజిక, ఆర్థికంగా పటిష్టంగా ఉండటంతో ఆనంద్‌పై ఆఖరి నిముషంలో అభ్యర్థిని మార్చి కొత్త స్కెచ్ వేసి సక్సెస్ అయింది వైసీపీ. అనూహ్యంగా గవర సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సత్యవతి అభ్యర్థిగా నిలిపిన ఫ్యాన్ పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలనగా వున్న విజయ విశాఖ డెయిరీపై పాలకవర్గం మీద దృష్టి సారించిందనే ప్రచారం జరిగింది.ఆ ప్రచారం నడుమే.. ఎవ్వరూ ఊహించని విధంగా.. వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు ఆనంద్. తండ్రి టీడీపీకి స్టాండ్ అయితే కుమారుడు వైసీపీలో యాక్టివ్ పాలిటిక్స్ మొదలెట్టారు. గ్రేటర్ విశాఖపై పట్టు బిగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ.. 2024 ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకర్గంపై ఫోకస్ పెట్టింది. ఆ క్రమంలో టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గణబాబుపై పోటీ చేసిన ఆనంద్.. బలమైన అభ్యర్థిగా ప్రొజెక్ట్ అవ్వడంతో ఫలితాలు వచ్చే వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ, కూటమి వేవ్, వైసీపీ అంతర్గత రాజకీయాలు కారణంగా ఆనంద్ ఓడిపోయినట్టు చెప్పుకుంటారు. దీంతో ఆయన యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరం అవుతారని, వ్యాపారాలపైనే దృష్టి సారిస్తారనే ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే కొన్ని నెలలు కామ్‌గా ఉన్నారు అడారి. అదే సమయంలోలో కూటమి పార్టీలు కీలక ఆరోపణలను తెరపైకి తెచ్చాయివిశాఖ డెయిరీ నిధులు గోల్ మాల్ అయ్యాయని, కుటుంబ పాలన కారణంగా నష్టం జరుగుతోందని, పాడి రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందని ఆరోపించింది టీడీపీ. డెయిరీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కలిపేసుకుందంటూ జనసేన మరో విషయాన్ని బయటపెట్టింది. ఈ పరిణామాలన్నిటి మధ్య? విచారణ కోసం శాసనసభ లో పట్టుబట్టింది టీడీపీ. దీంతో విచారణకు హౌస్ కమిటీని నియమించారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన జరిపి.. అసలు వచ్చిన ఫిర్యాదుల కంటే ఎక్కువ, ఇంకా తీవ్రమైన అవకతవకలు జరిగినట్టు అభిప్రాయపడింది. లెక్కలు తీసేందుకు సాంకేతిక సహకారం కూడా అవసరమని భావించింది. దీంతో విశాఖ డెయిరీలో అడారి ఫ్యామిలీ హవా ముగిసినట్టేనన్న ప్రచారం మొదలైంది. కీలకమైన డైరెక్టర్లు టీడీపీలోకి జంప్ అయిపోవడంతో డెయిరీ పాలిటిక్స్ ఆసక్తికరంగా కనిపించాయిఈ వ్యూహాలను ఆనంద్ ఎలా ఎదుర్కొంటారన్న చర్చ జరుగుతుండగానే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారాయన. అనూహ్యంగా బీజేపీ తీర్థం పుచ్చేసుకోవడం?..దానికి పార్టీ ముఖ్య నాయకత్వం నుంచి పూర్తిస్థాయి సానుకూలత వ్యక్తం కావడం ఆసక్తికర పరిణామం. కేవలం డెయిరీ మీద పట్టు నిలబెట్టుకోవడం కోసమే ఆనంద్ సేఫ్ గేమ్ ఆడారన్న అభిప్రాయం వ్యక్తం అయింది. అదలా ఉండగానే? ఇప్పుడు అడారికి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్ష పీఠం లభించింది. ఇది కూటమిలో ప్రధాన భాగస్వామిగా వున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఊహించనిది. ఇప్పుడు కూడా టీడీపీ నాయకులు అడారి అవినీతి గురించి బహిరంగంగా మాట్లాడతారా? మిత్రపక్షం రాష్ట్ర ఉపాధ్యక్షుడి మీద విచారణ కోరతారా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు హౌస్ కమిటీ విచారణ ఎంత సమర్ధవంతగా ముందుకు వెళుతుందన్నది బిగ్ క్వశ్చన్. అడారి ఎత్తును టీడీపీ చిత్తు చేస్తుందా? లేక మన కూటమిలోకి వచ్చేశాడు కదా అని సర్దుకుపోతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

# స్పోర్ట్స్ న్యూస్

# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటమే నా లక్ష్యం

### నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు
### ఆటపై విసుగు వచ్చేవరకే ఆడుతూనే ఉంటాను
### టీమ్? ఇండియాకు సీనియర్ ప్లేయర్? మహ్మద్ షమీ




టీమ్? ఇండియాకు సీనియర్ ప్లేయర్? మహ్మద్ షమీ తన రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలకు చెక్ పెట్టాడు. ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో తన పేరు కూడా జాబితాలో ఉందన్న రూమర్స్‌పై షమీ స్పష్టతనిచ్చాడు. రెండేళ్లుగా టెస్ట్ క్రికెట్ ఆడని షమీ గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నా, 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటం తన లక్ష్యమని చెప్పాడు. "నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు. ఆటపై విసుగు వచ్చేవరకే ఆడతాను. ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం లేకపోతే దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతా. నేను రిటైర్ అయితే ఎవరి జీవితాలు బాగుపడతాయో చెప్పండి అప్పుడు ఆలోచిస్తా. అంతవరకు ఇలాంటి ఊహాగానాలకు విలువే లేదు" అని షమీ స్పష్టం చేశాడు. తాజాగా తన ఫిట్‌నెస్ పరిస్థితిని కూడా వివరించాడు. "గత రెండు నెలల్లో శరీర బరువును కంట్రోల్ చేశా. నైపుణ్యాలను పదును పెట్టా. సుదీర్ఘంగా స్పెల్స్ వేసేలా ప్రాక్టీస్ చేస్తున్నా. ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో కూడా కష్టపడి సాధన చేశా. ఇప్పుడు అన్ని విషయాల్లో కంఫర్ట్‌గా ఉన్నా" అని చెప్పాడు. "నాకు ఇప్పటికీ ఒక కల ఉంది వన్డే వరల్డ్‌కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలి. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరాం. అభిమానుల మద్దతుతో అక్కడికి వెళ్లాం. కానీ ఫైనల్లో కొంచెం అదృష్టం కలిసి వచ్చిఉంటే ట్రోఫీ మనదే అయ్యేది" అని షమీ గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి షమీ రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలు కేవలం గాలివార్తలేనని తాను ఇంకా టీమ్?ఇండియాకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. ఇటీవల షమీ ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు. కేవలం 104వ మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు. 133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్‌ను అధిగమించాడు. ఓవరాల్‌గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు. షమీ తన చివరి వన్డే మ్యాచ్?ను 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో ఆడాడు. అదే ఐసీసీ వన్డే ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్. ఆ మ్యాచ్?లో టీమ్?ఇండియా పరాజయంపాలై వరల్డ్ కప్?ను చేజార్చుకుంది. ఆ తర్వాత గాయం కారణంగా షమీ అంతర్జాతీయ క్రికెట్?కు దూరమయ్యాడు. ఇటీవలే ఇంగ్లాండ్?తో ఐదు టీ20ల సిరీస్?లో షమీ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. ఆఖరి రెండు మ్యాచ్?లు ఆడాడు. అయితే ఒక మ్యాచ్‌లో వికెట్లేమీ తీయలేదు. మరో టీ20లో మాత్రం మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

# 34 బంతుల్లోనే 73 పరుగులు

### కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో రికార్డు
### షెపర్డ్? అద్భుతమైన ప్రదర్శన

వెస్టిండీస్ డొమెస్టిక్ టీ20 లీగ్ కరీబియన్ ప్రీమియర్ లీగ్ లో రేర్ ఫీట్ నమోదైంది. విండీస్ స్టార్ బ్యాటర్ రొమారియో షెపర్డ్ విధ్వంసం సృష్టించాడు. కేవలం ఒకే బంతికి 20 పరుగులు నమోదు షెపర్డ్ చేసి అరుదైన రికార్డ్ కొట్టాడు. అతడి విధ్వంసానికి తమ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగుల భారీ స్కోర్ సాధించింది. 13వ ఎడిషన్ కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో షెపర్డ్? అద్భుతమైన ప్రదర్శనతో ఔరా అనిపించాడు. గయానా అమెజాన్ వారియర్స్ - సెయింట్ లూసియా మధ్య తాజాగా మ్యాచ్ జరిగింది. అమెజాన్ వారియర్స్?కు ప్రాతినిధ్యం వహిస్తున్న షెపర్డ్ ఈ మ్యాచ్?లో విధ్వంసం సృష్టించాడు. 34 బంతుల్లోనే 73 పరుగులతో నాటౌట్?గా నిలిచాడు. ఈ క్రమంలోనే ఒక ఓవర్?లో సింగిల్ బంతికి షెపర్డ్ 20 పరుగులతో రఫ్ఫాడించాడు. తొలి ఇన్నింగ్స్?లో సెయింట్ లూసియా బౌలర్ ఓషేన్ థామస్ 15వ ఓవర్ బౌలింగ్?కు దిగాడు. ఆ సమయంలో క్రీజులో షెపర్డ్ ఉన్నాడు. ఈ ఓవర్‌లో రెండో బంతి తర్వాత, థామస్ వరుసగా రెండు నో బాల్స్ వేశాడు. క్రీజులో ఉన్న షెపర్డ్ ఈ రెండు నో బాల్ బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత ఫ్రీ హిట్ బంతిని కూడా షెపర్డ్? సిక్స్?గా మలిచాడు. అతడు రెండు నో బాల్ బంతులతోపాటు ఫ్రీ హిట్‌కు కలిపి 3 సిక్సర్లు కొట్టాడు. దీంతో ఆ ఒక్క బంతికే ఎక్స్?ట్రాలు కలిపి 20 పరుగులు వచ్చాయి. దీని కారణంగా, ఒకే బంతికి 20 పరుగులు వచ్చాయి. రొమారియో షెపర్డ్ ఇన్నింగ్స్?లో 5 ఫోర్లు, 7 సిక్సర్లు ఉండడం విశేషం. రొమారియో షెపర్డ్?తోపాటు, గయానా అమెజాన్ వారియర్స్ తరపున ఇఫ్తికార్ అహ్మద్ (33 పరుగులు), బెన్ మెక్‌డెర్మాట్ (30), షాయ్ హోప్ (23 పరుగులు) చేశారు. సెయింట్ లూసియా తరపున కియోన్ గాస్టన్ 2 వికెట్లు పడగొట్టాడు. రోమారియో షెఫర్డ్ గత ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున అదరగొట్టారు. చెన్నైతో జరిగిన ఓ మ్యాచ్‌లో 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ ఇదే. యశస్వీ జైస్వాల్ 13 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసి ఈ లిస్ట్?లో టాప్?లో ఉన్నాడు. భారీ ఛేదనను సెయింట్ లూసియా జట్టు 203 పరుగులు లక్ష్యాన్ని 18.1 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి భారీ లక్ష్యాన్ని ఛేదించింది. లూసియా బ్యాటర్ అకీమ్ అగస్టే 35 బంతుల్లో 73 పరుగులు చేశాడు. టిమ్ సైఫ్ (35 పరుగులు), టిమ్ డేవిడ్ (25 పరుగులు, 15 బంతుల్లో) రాణించారు. ఇక అమెజాన్ బౌలర్లలో గుడకేశ్ మోటీ, జెడియా బ్లేడి తలో రెండు, ప్రిటోరియస్, ఇమ్రాన్ తాహిర్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్?లో విజయంతో సెయింట్ లూసియా పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది. తాము ఆడిన ఐదు మ్యాచ్‌లలో లూసియా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్‌లో ఓడిపోగా, మరో రెండు మ్యాచ్?ల్లో ఫలితం తేలలేదు.

# టాలీవుడ్ హీరోయిన్‌తో పృథ్వీ షా డేటింగ్



టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, టాలీవుడ్ హీరోయిన్ అకృతి అగర్వాల్‌తో కలిసి వినాయక చవితి పూజల్లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ అకృతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇద్దరూ గణేశుడి విగ్రహం పక్కన నిలబడి ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పెయిర్ బాగుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అకృతి అగర్వాల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో టిక్‌టాక్‌లో డ్యాన్స్ వీడియోలు చేసి పాపులర్ అయ్యారు. దేశంలో టిక్‌టాక్ నిషేధించబడిన తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఆమెకు 3.3 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్ ఛానెల్‌కు 88.8 వేలమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన 'త్రిముఖ' అనే టాలీవుడ్ మూవీలో ఆకృతి హీరోయిన్‌గా నటించారు. బాలీవుడ్ ఆరంగేట్రంకు సిద్ధమవుతున్నారు. ఫామ్ కోల్పోయిన ప్రథ్వీ షా భారత జట్టులో చోటు కోల్పోయాడు. ముంబై క్రికెట్ అసోషియేషన్‌కు టాటా చెప్పిన అతడు.. ప్రస్తుతం మహారాష్ట్రకు ఆడుతున్నాడు. బుచ్చిబాబు టోర్నీ 2025లో ఆడుతున్న ప్రథ్వీ షా.. ఛత్తీస్‌ఘడ్ (111)పై సెంచరీ చేశాడు. తమిళనాడుపై కూడా హాఫ్ సెంచరీ బాది సత్తాచాటాడు. లక్నోకు చెందిన అకృతి అగర్వాల్.. ముంబైలో చదువుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించి నటిగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 3.3 మిలయన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల విడుదలైన త్రిముఖ చిత్రంలో కూడా ఆమె నటించింది. అక్కృతి అగర్వాల్‌కు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. పృథ్వీ షా, ఆక్కృతి గతంలో చాలా సార్లు కలిసి కనిపించారు. జులైలో పృథ్వీ షా షేర్ చేసిన ఓ ఫొటో కింద అక్కృతి కామెంట్ చేసింది. అప్పుడే ఈ ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. తాజాగా ఈ ఇద్దరూ కలిసి గణపతి పూజ చేయడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. పృథ్వీ షా గతంలో ప్రాచీ సింగ్, నిధి తపాడియాతో కూడా డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా దూరమయ్యాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టు నుంచి తప్పుకున్న పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున తన ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించాడు. తమిళనాడు వేదికగా సాగుతున్న బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్ర తరఫున అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు.





# అత్యధిక స్కోర్లు చేసిన జట్లలో భారత్ అగ్రస్థానం

### ఆసియా కప్ టీ20 చరిత్రలో రికార్డు



టీ20 క్రికెట్ అంటే పరుగుల పండుగ. బ్యాటర్లకు ఎక్కువగా కలిసొస్తుందని క్రికెట్ ప్రేమికులు కూడా భావిస్తారు. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరుగుతుంది. బ్యాట్స్‌మెన్‌లు భారీ స్కోర్‌లతో జట్టుకు విజయాలు అందించారు. అయితే ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. పాకిస్తాన్ 2022 సంవత్సరం షార్జాలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్ బౌలర్లను ఉతికారేసింది. పాక్ కెప్టెన్ బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ చేసిన భారీ భాగస్వామ్యంతో 193 పరుగులు చేసి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని ఇచ్చింది. ఈ స్కోరు ఆసియా కప్ %ు%20 చరిత్రలో పాకిస్తాన్ జట్టుకు అత్యధిక స్కోరు. భారత్ జట్టు చేసిన స్కోరు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉంది. భారత్ 2022లో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. ఇండియా 20 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ అద్భుత బ్యాటింగ్‌తో భారత్ భారీ స్కోర్ సాధించింది. ఈ మ్యాచ్ లో హాంకాంగ్ ఓడిపోయింది. శ్రీలంకతో 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శ్రీలంక జట్టు 19.2 ఓవర్లలో బంగ్లా ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు అద్భుతంగా రాణించి జట్టును గెలిపించారు. బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 183 పరుగులు చేసింది. అయితే, ఇంత పెద్ద స్కోరు చేసినా బౌలర్లు డిఫెండ్ చేయలేకపోయారు. శ్రీలంక చివరి ఓవర్లలో అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.

# నేటి నుంచే కబడ్డీ పండుగ

### పీకేఎల్ సరికొత్త సీజన్ ప్రారంభం
### విశాఖపట్టణం వేదికగా అకురార్పణ



కబడ్డీ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) సరికొత్త సీజన్‌కు సర్వం సిద్ధమైంది. విశాఖపట్టణం వేదికగా దేశీయ కబడ్డీ లీగ్ ప్రారంభం కానుండగా ఈవెంట్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ ప్రారంభం కానుంది. ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరుకానున్నాయి. పీకేల్ కొత్త సీజన్ విశేషాలు ఇలా ఉన్నాయి. కోట్లాది మంది కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ కొట్టనుంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠమైన పోరాటాలతో ఈ సీజన్ ప్రేక్షకులకు కనువిందు చేయనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు ఈ లీగ్ తిరిగి వస్తోంది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండడంతో పెద్ద స్థాయిలో క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి. కొత్త సీజన్ కు శ్రీకారం చుడుతూ గురువారం వరుణ్ బీచ్‌లోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం క్రీడాకారులు, నిర్వాహకుల ఉత్సాహంతో నిండిపోయింది.

# ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా రియాన్ పరాగ్


బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా ప్రారంభమైన దులీప్ ట్రోఫీ టెస్ట్ టోర్నమెంట్‌లో పలు అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. మొదట నిర్ణయించిన కెప్టెన్లు అనారోగ్యం, గాయాల కారణంగా దూరంగా ఉండటంతో జట్టు నాయకత్వంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా మొదట ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. అయితే గాయం కారణంగా అతను టోర్నమెంట్ నుండి తప్పుకున్నాడు. అతని స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు. కానీ దురదృష్టవశాత్తు ఈశ్వరన్ కూడా జ్వరంతో బాధపడుతుండటంతో ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో యువ ఆటగాడు రియాన్ పరాగ్ ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. అదే సమయంలో నార్త్ జోన్ జట్టుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించాల్సి ఉంది. కానీ అనారోగ్యం కారణంగా అతను కూడా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో అంకిత్ కుమార్ నార్త్ జోన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఈస్ట్ జోన్ కెప్టెన్ ర్యాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయంతో నార్త్ జోన్ ముందుగా బ్యాటింగ్‌కు దిగింది. పరాగ్ నాయకత్వంలో భారత సీనియర్ ఆటగాళ్లు మొహమ్మద్ షమీ, ముఖేష్ కుమార్ ఈస్ట్ జోన్ తరపున బరిలోకి దిగడం విశేషం. నార్త్ జోన్ ప్లేయింగ్ 11: శుభమ్ ఖజురియా, అంకిత్ కుమార్ (కెప్టెన్), యష్ ధుల్, ఆయుష్ బడోని, కన్హయ్య వాధవన్ (వికెట్ కీపర్), సాహిల్ లోత్రా, నిశాంత్ సింధు, హర్షిత్ రాణా, ఆకిబ్ నబీ దార్, మయాంక్ డాగర్, అర్ష్‌దీప్ సింగ్. ఈస్ట్ జోన్ ప్లేయింగ్ 11: ఉత్కర్ష్ సింగ్, శరణ్‌దీప్ సింగ్, విరాట్ సింగ్, రియాన్ పరాగ్ (కెప్టెన్), కుమార్ కుషాగ్రా (వికెట్ కీపర్), శ్రీదామ్ పాల్, సూరజ్ సింధు జైస్వాల్, ముఖ్తార్ హుస్సేన్, మహ్మద్ షమీ, మనీషి, ముఖేష్ కుమార్.

## ఆ అనారోగ్య సమస్యలుంటే యాలుకలు తినకూడదు.. డేంజర్!!



వంటల్లో సువాసన కోసం ఉపయోగించే మసాలా దినుసులలో యాలుకలు ఒకటి. పోషకాలు సమృద్ధిగా ఉండే యాలుకలు మంచి ఫ్లేవర్ ఇవ్వడంతో పాటుగా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాలుకలు మౌత్ ఫ్రెషనర్ గా కూడా ఉపయోగపడతాయి. యాలుకలలో ఉన్న బోలెడన్ని ఔషధ గుణాలు మన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదపడతాయి. అంతేకాదు క్యాన్సర్ వంటి సమస్యలు రాకుండా కాపాడతాయి. యాలుకలు డిప్రెషన్ ను తగ్గిస్తాయి.పాలలో చిటికెడు యాలకుల పొడి వేసుకుని తాగితే మెటబాలిజం కూడా మెరుగుపడుతుంది. బీపీ, షుగర్ వ్యాధులను కంట్రోల్ చేసే గొప్ప గుణాలు యాలుకలకు ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలు ఉన్న యాలుకలు శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే యాలుకలు కొంతమందికి అస్సలు మంచిది కాదని చెబుతున్నారు. కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు యాలకులను అసలు తీసుకోకూడదని చెబుతున్నారు.యాలుకలు తీసుకోకుండా జాగ్రత్త పడవలసిన వారు ఎవరు? ఏ అనారోగ్య సమస్యలు ఉన్నవారు యాలుకలు తీసుకోకూడదు? వంటి అంశాలను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం గర్భధారణ సమయంలో అధిక మొత్తంలో యాలకులు తీసుకోవడం మంచిది కాదు. గర్భిణీ స్త్రీలు యాలుకలు తినే అలవాటు ఉంటే కచ్చితంగా ఒకసారి వైద్యున్ని సంప్రదించాలి.అంతేకాదు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు యాలుకలను అస్సలు తీసుకోకూడదు ఒకవేళ అలాంటి వారు ఎవరైనా యాలకులను తీసుకుంటే వారికి శ్వాసకోశ సమస్యలు మరింత రెట్టింపు అవుతాయి. ఇక అలర్జీలతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. యాలుకలు అలర్జీలను మరింత పెంచి అనవసరపు ఇబ్బందులను కలిగిస్తాయి.దగ్గు సమస్యతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. అంతేకాదు బాగా వికారంగా అనిపించినప్పుడు కూడా యాలుకలు తీసుకోకూడదు. అలాంటి సమయంలో యాలుకలు తీసుకుంటే ఇబ్బంది ఎదురవుతుందని, వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే ఈ ఐదు సమస్యలు ఉన్నవారు యాలుకలకు దూరంగా ఉండడం మంచిది.

## వీటిని నూనెలో వేసి రాయండి.. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది!



అమ్మాయిలైనా, అబ్బాయిలైనా అందరూ జుట్టు విషయంలో మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే చాలామంది జుట్టు విషయంలో ఖరీదైన చికిత్సలు కూడా తీసుకుంటుంటారు. కానీ కరివేపాకు, మందార ఆకులు, వేప ఆకులతో కలిపిన నూనెను వాడితే అద్భుత ప్రయోజనాలున్నాయి. వీటికి గోరింటాకు ఆకులను కూడా కలిపితే జుట్టు బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇవి సహజ పద్ధతిలో జుట్టును పెంచుతాయి కాబట్టి వెంటనే ప్రయోజనాలు కనపడవు.. కాస్తంత ఓర్పు ఉండాలి.. ఎక్కువ కాలం ఉపయోగించాలి.. అప్పుడే మంచి ఫలితాలను అందుకుంటారు.పార్లర్లలో చేసే చికిత్సలకు దూరంగా ఉండాలి. వాటిల్లో కెమికల్స్ ఉంటాయి. కరివేపాకును మెత్తగా రుబ్బి పేస్ట్ లా చేయాలి. దాన్ని కొబ్బరినూనెలో వేసి మరిగించాలి. దాన్ని చల్లబరిచిన తర్వాత తలకు పట్టించాలి. నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఒక గంటసేపు అలా వదిలేసి తర్వాత తేలికపాటి షాంపూతో స్నానం చేయాలి. కరివేపాకుతో హెయిర్ మాస్క్ చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జుట్టు పెరుగుతుంది.మందార ఆకులను పేస్ట్ లా చేసి జుట్టుకు పట్టించాలి. దీనివల్ల వెంట్రుకలు మృదువుగా మారతాయి. మందార ఆకులను గోరింట ఆకులతో కలిపి రుబ్బుకోవాలి. వాటికి వేప ఆకులను కూడా జోడించాలి. తలలో దురదను దగ్గిస్తుంది. ఈ పేస్ట్ లో పెరుగు కూడా కలుపుకోవచ్చు. తలపై ఈ పేస్ట్ ను పూర్తిగా పట్టించి గంటసేపు అలా వదిలేయాలి. అనంతరం తలస్నానం తర్వాత జుట్టు ఆరిపోవడానికి ఎటువంటివి వాడొద్దు. తడి జుట్టు దానంతటదే ఆరిపోనివ్వాలి. హెయిర్ డ్రయ్యర్ ను అసలు వాడొద్దు. జుట్టు ఆరిపోయిన తర్వాత కావాలంటే నూనె రాసుకోవచ్చు.

## ఈ ఫుడ్స్ తింటే 32రకాల ప్రమాదకర వ్యాధులు; ప్రాణాంతకం..తాజా షాకింగ్ అధ్యయనం!!

మారుతున్న కాలంలో పరుగుల ప్రపంచంలో చాలామంది అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ కు అలవాటు పడుతున్నారు. అయితే ఇది డేంజర్ అని, ఇటువంటి ఆహారాలు తినడం వల్ల అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, ఇంకా చెప్పాలంటే ప్రాణాలకే ప్రమాదం వస్తుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. తాజాగా ఓ అధ్యయనం ద్వారా శాస్త్రవేత్తలు వెల్లడించారు. అల్ట్రా ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తినడం వల్ల ఏకంగా 32 రకాల ప్రమాదకర వ్యాధులు వస్తాయని వారు చెప్తున్నారు. ఆస్ట్రేలియా, అమెరికా, ఫ్రాన్స్, ఐర్లాండ్ దేశాలకు చెందిన పరిశోధకులు చేసిన కొత్త అధ్యయనంలో అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం వల్ల మానసిక, శ్వాసకోశ , హృదయ, జీర్ణకోశ సమస్యలు వస్తాయని, మొత్తం 32 ప్రమాద కర వ్యాధులు వస్తాయని బ్రిటీష్ జర్నల్ లో వారు పేర్కొన్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ వీటి వల్ల మరణాలు సంభవించిన కేసులు కూడా ఉన్నాయని, సీరియస్ గా తీసుకోవాలని వారు చెప్పారు. అల్ట్రా ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తినడం వల్ల గుండె సంబంధిత జబ్బులు పెరిగి, అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఊపిరితిత్తులను శుభ్రం చేసే ఆహారాలు.. తప్పక తినండి!!

చాలామంది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు ఊపిరితిత్తులను శుభ్రపరుచుకోవాలి అంటే కొన్ని రకాల పదార్థాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసినట్టే, కొన్ని రకాల ఇంట్లో ఉపయోగించే ఆయుర్వేద పదార్థాలు కూడా మేలు చేస్తాయి. ఊపిరితిత్తులను శుభ్రపరిచే ఆహారాలలో తేనె చాలా ముఖ్యమైనది. తేనే ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతాయి. అందుకే ప్రతిరోజు ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం ఒక స్పూన్ తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటే మంచిది. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ అంతేకాదు పసుపు కూడా ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తులను శుభ్రం చేసే క్రమంలో పచ్చి పసుపును వాడడం ఎంతో మంచిది అని చెబుతున్నారు. పచ్చి పసుపు కొమ్మును నమిలి తినినా, లేక పచ్చి పసుపును దంచి పాలల్లో కలుపుకొని తాగినా మంచి ఫలితం ఉంటుంది. దీనివల్ల ఊపిరితిత్తులు శుభ్రపడతాయి అని చెబుతున్నారు. ఇక పచ్చి పసుపును వారానికి మూడు నాలుగు సార్లు తింటే సరిపోతుందని, ఇది శ్వాసకోశ సంబంధమైన సమస్యలను తగ్గించడానికి సహజంగా పనిచేసే నివారిణి అని చెబుతున్నారు. అంతేకాదు పసుపు రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుందని చెబుతున్నారు. ఊపిరితిత్తులను



శుభ్రం చేసుకోవాలనుకునే వారు ప్రతిరోజు ఒక చిన్న అల్లం ముక్కను ఏదో ఒక రూపంలో తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. అల్లం టీ తాగినా, ఏదైనా సలాడ్లలో అల్లం ను ఉపయోగించినా, మరే రకంగా అయినా నిత్యం అల్లం తీసుకున్నా అల్లం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అల్లం కూడా మన ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తుల అనారోగ్యంతో బాధపడేవారు, ఇన్ఫెక్షన్లతో సతమతమయ్యేవారు ఈ నేచురల్ రెమెడీస్ ను ట్రై చేసి ఊపిరితిత్తులను శుభ్రంగా ఉంచుకోవచ్చు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.. నమ్మండి!!



ఎప్పుడూ ఇంటెడు చాకిరితో అలసిపోయే మహిళలకు తమ ఆరోగ్యం విషయంలో విపరీతమైన నిర్లక్ష్యం ఉంటుంది. ఏ అనారోగ్య సమస్య వచ్చినా ఒక టాబ్లెట్ వేసుకుని తగ్గిపోతుందిలే అనే ధోరణి మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. ఇంట్లో కుటుంబసభ్యుల అవసరాలు తీర్చే మహిళలు, భర్త అవసరాలు తీరుస్తూ, పిల్లలను తీర్చిదిద్దుతూ పెంచే మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ ఆరోగ్యంగా ఉంటుంది అన్న విషయాన్ని మహిళలు ముందుగా గుర్తించాలి. ఉద్యోగాలు చేసే మహిళలు సైతం ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం మంచిది కాదు. ముఖ్యంగా మహిళల్లో పోషకాహార లోపం ఉంటుంది. దీనివల్ల మహిళలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి మహిళలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. అంతేకాదు మహిళలు పిల్లల్ని కనటం వంటి పునరుత్పత్తి కారకాలతో కూడా శక్తి హీనులుగా మారుతున్నారు. మహిళలలో విటమిన్ డీ3 లోపం కూడా ఎక్కువగా ఉంటుంది. అయితే వారిలో ఎముకల పుష్టి కోసం, 35 సంవత్సరాల వయసు నుండే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ంఖ అఖూ ఉద్యోగులకు షాకిచ్చిన ంఖ పోలీసులు మహిళలలో ప్రతీనెలా రుతు చక్రం కారణంగా కూడా రక్త హీనత ఏర్పడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుతుంది. ఐరన్ లోపం వస్తుంది. కాబట్టి మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇక ఉద్యోగంతో పాటు ఇంటిని మెయింటైన్ చేస్తున్న మహిళలలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మహిళలు మానసికఆరోగ్యం కోసం కూడా తగిన ప్రయత్నాలు చెయ్యాలి. మానసిక ఆరోగ్యం కోసం యోగా చెయ్యటం మంచిది. ఇక మహిళలు ప్రతీరోజూ వ్యాయామం చెయ్యటం మంచిది. శారీరక ఆరోగ్యం కాపాడుకుంటేనే మానసికంగానూ బలంగా ఉంటారు. కాబట్టి శారీరక ఆరోగ్యంపై ముందు ప్రధానంగా దృష్టి సారించాలి. ఇంట్లో ఎంత పని ఒత్తిడి ఉన్నా మహిళలు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కనీసం ఆరు నెలలకు ఒకసారైనా జనరల్ చెకప్ చేయించుకోవాలి. ూఎవబతిబిఎ: ఆందోళనకరంగా చిన్నారులలో ఊబకాయం: కారణాలేంటి, నివారణా చర్యలేంటి? ఖచ్చితంగా తెలుసుకోండి!! ఇటీవల కాలంలో మహిళలలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న కారణంగా మహిళలు క్యాన్సర్ పై అవగాహనతో పాటు ప్రతీ ఆరు నెలలకు ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇలా మహిళలు తమ ఆరోగ్యాన్ని ముందు కాపాడుకుంటే కుటుంబాన్ని కాపాడగలుగుతారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటె సమాజం ఆరోగ్యకర సమాజంగా మారుతుంది. కాబట్టి మహిళలూ మీ ఆరోగ్యం విషయంలో మీదే బాధ్యత.

## హాట్ వాటర్, కూల్ వాటర్.. మీ ఆరోగ్యానికి ఏ నీరు తాగితే మంచిది!!

మానవ జీవనానికి ఆధారం నీళ్లు. మనిషి నీళ్లు తాగకుంటే బ్రతకడం కష్టం. నీరు మన ఆరోగ్యాన్ని కాపాడడానికి, విధులు సక్రమంగా జరగడానికి కీలకపాత్ర పోషిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే గొప్పలక్షణం నీటికి ఉంది. మన శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. పోషకాల శోషణకు మద్దతుని ఇస్తుంది. శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను బయటకు పంపడానికి, మన శరీరంలోని అవయవాలు, కణజాలాలను ఆరోగ్యంగా ఉంచడానికి నీరు దోహదం చేస్తుంది.అయితే ఇక నీటిని తాగే విషయంలో కొంతమంది చల్లటి నీళ్లను తాగడానికి ఇష్టపడతారు. కొందరు వేడి నీటిని తాగడానికి ఇష్టపడతారు. అయితే మనం తాగే నీళ్ల యొక్క ఉష్ణోగ్రత మన వ్యక్తిగత ఆసక్తిని బట్టి, నిర్దిష్ట వాతావరణ పరిస్థితులను బట్టి మారవచ్చు. అయితే బాగా వేడి నీళ్లను, విపరీతంగా కూల్ వాటర్ ను కూడా తాగకూడదు.అసలు మనం నీళ్లను తాగేటప్పుడు ఎటువంటి నీళ్లను తాగాలి? వేడి నీళ్లు తాగితే కలిగే ప్రయోజనాలు ఏమిటి? చల్లటి నీళ్లను తాగితే కలిగే ప్రయోజనాలు ఏమిటి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.వేడి నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వేడినీరు శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. మన శరీరం నుండి టాక్సిన్లను బయటకు పంపుతుంది.మన శారీరక బరువు తగ్గడానికి వేడి నీళ్ల ప్రోత్సాహాన్ని అందిస్తుంది. వేడి నీళ్లను తాగడం వల్ల జలుబు తగ్గుతుంది. గొంతు నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. బహిష్టు నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. ఇక చల్లటి నీటిని తాగడం వల్ల కూడా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే అతి చల్లని నీటిని తాగడం మంచిది కాదు.చల్లటి నీటిని తాగడం వల్ల శారీరక శ్రమ ఎక్కువగా చేసిన వారి శరీర ఉష్ణోగ్రత చల్లబడుతుంది. వారి పనితీరు మెరుగుపడుతుంది. అథ్లెటిక్ ల పనితీరు మెరుగుపడుతుంది. చల్లటి నీరు తాగడం వల్ల కండరాల నొప్పి, వాపు తగ్గుతుంది. తీవ్రమైన శారీరక వ్యాయామం తర్వాత చల్లటి నీళ్లను తాగడం మంచిది.




చల్లటి నీళ్లను తాగడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది.చల్లటి నీరు కూడా బరువు తగ్గించే ప్రయత్నాలకు మద్దతు నిస్తుంది. చల్లటి నీళ్లు శరీరాన్ని మనసును రిఫ్రెష్ చేస్తుంది. ఇది చురుకుదనాన్ని, ఏకాగ్రతను, మానసిక పనితీరును పెంచుతుంది. వడదెబ్బ నుండి ఉపశమనం కలిగిస్తుంది. చల్లటి నీరు తల మరియు మెడ ప్రాంతంలో రక్తనాళాలకు రిలీఫ్ నిస్తుంది.మైగ్రేన్, టెన్షన్ తలనొప్పిని తగ్గిస్తుంది. శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. కాబట్టి వేడి నీళ్లు అయినా, చల్లటి నీళ్లయినా తాగిన వారికి మేలునే చేస్తాయి. కాకుంటే అతి సర్వత్ర వర్జయేత్ తన విషయాన్ని గుర్తుపెట్టుకుని అధిక వేడి, అతి శీతల నీటిని తీసుకోకుండా ఉంటేనే మంచిది.

# పగటిపూట నిద్ర మిమ్మల్ని ఇబ్బందిపెడుతుందా? అయితే ఇలా చెయ్యండి!!




నిద్ర.. చాలామంది జీవితంలో ఇది అతిపెద్ద సమస్య. రాత్రిపూట నిద్రపోకపోవడం కొంతమంది సమస్య అయితే, పట్టపగలు విపరీతమైన నిద్ర వస్తూ ఉండడం మరికొంతమంది సమస్య. పగటిపూట నిద్ర రావడం అనేది ప్రస్తుతం చాలామంది ఫేస్ చేస్తున్న ప్రధాన సమస్య. అయితే పగటిపూట నిద్ర ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెప్తున్నారు. పగటిపూట నిద్రపోతే పనిచేయాలని అనిపించకపోవడం మాత్రమే కాకుండా, మీ ఉత్పాదక శక్తి కూడా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి పగటిపూట పనిచేస్తున్న సమయంలో విపరీతమైన నిద్ర వస్తుంది. దీంతో వారు వారు చేసే ముఖ్యమైన పనిని పూర్తి చేయడానికి చాలా ఇబ్బందిని ఎదుర్కొంటారు. అయితే ఇలాంటి సమస్యను ఫేస్ చేస్తున్నవారు కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ పగటి నిద్ర నుంచి ఉపశమనం ఇచ్చే ఆ చర్యలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది రాత్రి సమయంలో ఎక్కువగా మెలకువగా ఉండి పగటిపూట నిద్రపోతూ ఉంటారు. అలా నిద్రపోయే వారిలో స్లీపింగ్ సైకిల్ చెడిపోతుంది. స్లీపింగ్ సైకిల్ చెడిపోతే శారీరకంగానూ అనేక రుగ్మతలు వస్తాయి. సదరు వ్యక్తుల మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి పగటిపూట నిద్రను నివారించడానికి ముందు రాత్రి పూట నిద్రపోయే సమయాన్ని సెట్ చేసుకోవాలి. రాత్రి 7 నుండి 8 గంటల పాటు నిద్ర పోతే పగటిపూట నిద్ర సమస్య రాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఇక పగటిపూట నిద్రకు అలవాటు పడితే కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, నిద్ర వచ్చినట్టు అనిపిస్తే పదినిమిషాలపాటు నడక మిమ్మల్ని శక్తివంతం చేస్తుందని, నిద్ర పోకుండా ఆపుతుంది అని చెబుతున్నారు. అప్పటికి కూడా మిమ్మల్ని నిద్ర దేవత ఆవహిస్తుంటే ఒక గంట సేపు నిద్రపోయి ఆపై మళ్ళీ ఫ్రెష్ గా లేచి పని చేసుకోవాలని సూచిస్తున్నారు. రాత్రిపూట నిద్రపోకపోతేనే పగటిపూట నిద్ర వస్తుందని, ఈ సమస్య ఉత్పన్నం కాకుండా ఉండాలంటే రాత్రి నిద్రపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని చెబుతున్నారు. ఏపీకి మళ్లీ జగనే సీఎం రాత్రి నిద్ర పోకుంటే పగలంతా బద్ధకంగా నిద్ర వస్తున్నట్టుగా, సోమరితనంగా అనిపిస్తుందని చెబుతున్నారు. పగటిపూట ఎక్కువగా మంచం మీద పడుకోవడం మానుకోవాలని, అప్పుడు పగటిపూట నిద్ర రాకుండా ఉంటుందని చెబుతున్నారు.





# సినిమా






## ఆయన సెకెండ్ ఇన్నింగ్స్ ఇంత సైలెంట్ గానా?



దాదాపు నాలుగు దశాబ్దాల పాటు యాంగ్రీస్టార్ రాజశేఖర్ హీరో కెరీర్ తిరుగు లేకుండా సాగింది. అతడి కంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆ ఇమేజ్ తో కొన్నాళ్ల పాటు హీరోగా ఎంతో బిజీగా కెరీర్ సాగింది. కాల క్రమంలో పరాజయాలు అతడి మార్కెట్ ప్రభావం చూపించాయి. దీంతో హీరో అవకాశాల తగ్గాయి. ఇది గ్రహించిన ఇండస్ట్రీ నటుడిగా అవకాశాలు కల్పించింది అన్నది కాదనలేని వాస్తవం. హీరోగా అవకాశాలు లేని సమయంలో ఇతర స్టార్లు తమ చిత్రాల్లో కీలక పాత్రలు ఎన్నో ఆపర్ చేసారు. పులకింపు వచ్చినా వదులుకున్న నటుడు: కానీ రాజశేఖర్ మాత్రం సున్నితంగా వాటిని తిరస్కరించారు. నటుడిగా హీరోగా మాత్రమే చేయాలి అనే అతని కోరికను కాదనలేని చాలా మంది తర్వాత కాలంలో వెనక్కి తగ్గారు. అలా కొన్ని అవకాశాలు కోల్పో యారు. అయితే 'శేఖర్' సినిమా తర్వాత రాజశేఖర్ లో రియలైజేషన్ కనిపించింది. దీంతో నితిన్ హీరోగా నటించిన 'ఎక్స్ ట్రా ఆర్డనరీ' మ్యాన్ లో ఐజీ విజయ్ చక్రవర్తి అనే కీలక పాత్రలో కనిపించారు. అదే రాజశేఖర్ కీలక పాత్ర పోషించిన తొలి సినిమా. కానీ ఆ సినిమా పరాజయం చెందింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ రాజశేఖర్ మరో సినిమా చేయలేదు. ఆయన సినిమా రిలీజ్ అయి రెండేళ్లు అవుతుంది. హీరోగానైనా కొత్త సినిమాలు ఏవైనా చర్చల దశలో ఉన్నాయా? అంటే అదీ కనిపిచడం లేదు. అలాటిది ఏదైనా ఉంటే సోషల్ మీడియాలో ప్రచారం జరిగేది. కానీ ఆచాన్స్ కూడాలేదు. మరివస్తోన్నఛాన్సులు ఆయన వద్దనుకుంటున్నారా? లేక అవకాశాలు రాక సినిమాలు చేయడం లేదా? అన్నది తెలియాల్సి ఉంది. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ప్రయాణం మొదలైన తర్వాత ఇండస్ట్రీ నుంచి హీరో అవకాశాలు ఆశించినా రావడం కష్టం. ఫేం ఉన్నంత కాలమే హీరో ఛాన్సులు క్యూలో ఉంటాయి. ఆ ఫేం కోల్పోతే ఆ తరహా అవకాశాలకు ఎంత మాత్రం అవకాశం లేదు. అయితే రాజశేఖర్ హీరోగా నటించిన చాలా సినిమాలు ఆయన సొంత బ్యానర్లోనే నిర్మాణం జరిగాయి. అయితే వైఫల్యాలు సదరు సంస్థను నష్టాల్లోకి నెట్టాయని గతంలోనే మీడియాలో కథనాలొచ్చాయి. లేదంటే జీవిత రాజశేఖర్ లు సొంత బ్యానర్లో ఓ సినిమా ప్రారంభించేవారని ప్రచారం జరిగింది. అటు కుమార్తెలు అయినా బిజీగా ఉన్నారా? అంటే అదీ కనిపించలేదు. కుమార్తెలిద్దరు హీరోయిన్లగా లాంచ్ అయినా? అవకాశాలు మాత్రం రావడం లేదనే ప్రచారం ఇప్పటికే ఉంది.



## పచ్చదనంతో అందాల జాన్వీ పులకింపు

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ జాన్వీ కపూర్. తల్లి శ్రీదేవి మరణంకు ముందే జాన్వీ కపూర్ మొదటి సినిమా ప్రారంభం అయింది. కానీ జాన్వీ నటించిన మొదటి సినిమా 'ధడక్' విడుదలకు ముందే శ్రీదేవి చనిపోయింది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్‌కి కమర్షియల్ బ్రేక్ రాకున్నా అందం కారణంగా వరుస ఆఫర్లు వస్తున్నాయి. 2018 నుంచి జాన్వీ కపూర్ బ్రేక్ కోసం ఎదురు చూస్తుంది. తెలుగులో మొదటి సినిమా దేవర మంచి విజయాన్ని సొంతం చేసుకుంది, కానీ ఆ సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర విషయంలో చాలా మంది విమర్శలు చేశారు, ప్రాధాన్యత లేని పాత్ర అని, హీరోయిన్ పాత్ర కాదు అంటూ జాన్వీ కపూర్‌ను చాలా మంది చాలా రకాలుగా ట్రోల్ చేసిన విషయం తెల్సిందే. అయినా జాన్వీ కపూర్ వాటి గురించి ఎప్పుడూ స్పందించదు. జాన్వీ కపూర్ అందాల ఆరబోత దేవర సినిమా తర్వాత తెలుగులో జాన్వీ కపూర్ చేస్తున్న మూవీ 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా రంగస్థలం సినిమా రేంజ్‌లో అంతకు మించి అన్నట్లుగా ఉంటుంది అంటూ బుచ్చిబాబు సన్నిహితులు చెబుతున్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ కాంబో రొమాంటిక్ లవ్ సీన్స్ సైతం ఆకట్టుకుంటాయి అంటున్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా అంటే హీరోయిన్‌కి గుర్తింపు, క్రేజ్ ఉంటుంది. అందుకే ఈ సినిమా తప్పకుండా భారీ విజయాన్ని కట్టబెడుతుంది అనే విశ్వాసం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. జాన్వీ కపూర్‌కి మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని పెద్ది కట్టబెట్టడం ఖాయం అని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. సోషల్ మీడియాలో జాన్వీ ఫోటో షూట్ సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ఈ మధ్య కాలంలో ఆమె నుంచి వచ్చిన ప్రతి ఫోటో షూట్ వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఔట్ ఫిట్‌ను ధరించడం ద్వారా జాన్వీ కపూర్ ఎప్పటికప్పుడు వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి జాన్వీ కపూర్ తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి




గ్రీన్ డ్రెస్‌లో చూపు తిప్పనివ్వడం లేదు అన్నట్లుగా ఉంది. జాన్వీ కపూర్ ఎప్పుడు ఎలాంటి ఫోటోలు షేర్ చేసినా చాలా స్పెషల్‌గా అనిపిస్తాయి. ఈసారి కూడ ఆ గ్రీన్ డ్రెస్‌లో ఒక మూవీ ప్రమోషన్‌లో పాల్గొన్న జాన్వీ కపూర్ అక్కడి ప్రకృతికి పులకించినట్లుగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. పెద్దగా స్కిన్ షో చేయకున్నా కూడా ఇలాంటి అందంతో కన్నుల విందు చేస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఎల్లమ్మ హీరోయిన్ ట్విస్ట్?



వేణు డైరెక్షన్ లో రాబోతున్న ఎల్లమ్మ సినిమా ఇంకా సెట్స్ మీదకు వెళ్లలేదు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాలో కాస్టింగ్ ఇంకా ఫైనల్ అవ్వలేదని టాక్. నితిన్ తోనే వేణు ఎల్లమ్మ చేస్తున్నాడని ఇప్పటికే చెప్పేశారు. తమ్ముడు ఇంటర్వ్యూస్ లో నితిన్ ఓపెన్ అయ్యాడు. దిల్ రాజు కూడా అదే మాట చెప్పాడు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే నితిన్ ని ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పించేశారని టాక్. నితిన్ ప్లేస్ లో మరో హీరో వస్తున్నాడని టాక్. ఎల్లమ్మ హీరోయిన్ రోల్.. ఐతే ఎల్లమ్మ లేట్ కి హీరోని ఫైనల్ చేయడమే లేట్ అని అందరు అనుకున్నారు కానీ ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే హీరోయిన్ విషయంలో కూడా ట్విస్ట్ ఉందట. ఎల్లమ్మ సినిమాలో హీరోయిన్ రోల్ చాలా ప్రాధాన్యత ఉంటుందని. అందుకే సినిమాలో నాని ముందు చేయాలని అనుకున్నా మొత్తం క్రెడిట్ హీరోయిన్ కొట్టేస్తుందని వద్దన్నాడని టాక్. ఐతే ఈ క్రమంలో మహానటి కీర్తి సురేష్ ఈ సినిమాలో ఫైనల్ అయ్యిందని అన్నారు. కానీ ఇప్పుడు కీర్తి సురేష్ కాదు సాయి పల్లవినే ఈ హీరోయిన్ గా చేస్తుందని అంటున్నారు. తెలుగులో సాయి పల్లవి సినిమాలు తక్కువ అయ్యాయి. ఆమె హిందీలో రెండు సినిమాలు చేస్తుంది. తండేల్ తర్వాత మరో సినిమా సైన్ చేయలేదు సాయి పల్లవి. ఐతే వేణు ఎల్లమ్మ సినిమాలో సాయి పల్లవి నటించే ఛాన్స్ ఉందని లేటెస్ట్ టాక్. వేణు కూడా సాయి పల్లవి అయితేనే బెటర్ అని భావిస్తున్నాడట. ఫ్యాన్స్ కి పూనకాలు.. కీర్తి సురేష్, సాయి పల్లవి ఇంతకీ వేణు ఎల్లమ్మలో ఫైనల్ గా ఎవరు నటిస్తున్నారు అన్నది తెలియాల్సి ఉంది. హీరో మాత్రమే కాదు హీరోయిన్ విషయంలో కూడా ఎల్లమ్మ ట్విస్ట్ అండ్ టర్న్ కొనసాగుతూనే ఉంది. తప్పకుండా ఈ ఇద్దరిలో ఎవరైనా సరే ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించేస్తారని చెప్పొచ్చు. కీర్తి సురేష్ ప్రస్తుతం దిల్ రాజు బ్యానర్ లో విజయ్ దేవరకొండ రౌడీ జనార్దన్ లో నటిస్తుంది. ఈ సినిమాతో పాటు ఎల్లమ్మకి ఆమెను కన్ ఫర్మ్ చేశారని అన్నారు. కానీ ఎల్లమ్మ ఫైనల్ కాస్టింగ్ ఏంటన్నది క్లారిటీ రాలేదు. ఎల్లమ్మ సినిమా దిల్ రాజు పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నారట. పీరియాడికల్ గా రాబోతున్న ఈ సినిమాలో గూస్ బంప్స్ ఎపిసోడ్స్ ఉంటాయని టాక్.

## నాగ చైతన్య సినిమాలో ఆస్కార్ నామినేటెడ్ నటుడు..



అక్కినేని నాగచైతన్య తండేల్ సినిమాతో భారీ సక్సెస్ అందుకున్నారు. ఈ సినిమాతో ఆయన రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరుకుంది. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరిలో రిలీజై మంచి విజయం అందుకుంది. ఇక చైతన్య తన తదుపరి ప్రాజెక్ట్ పై దృష్టి పెట్టారు. ఈ సినిమాను కార్తిక్ దండు తెరకెక్కిస్తున్నారు. కార్తిక్ గతంలో తీసినవిరూపాక్ష లాంటి సినిమాలు బ్లాస్ బస్టర్ గా నిలిచాయి. దీంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇది ఎన్ సీ 24 ప్రాజెక్ట్ టైటిల్ తో తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న ఓ నటుడి గురించి రివీల్ చేసి అంచనలు పెంచారు. బాలీవుడ్ నటుడు స్పర్ష్ శ్రీవాస్తవ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఇవాళ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. లాపతా లేడీస్ సినిమాకు కీలకమైన స్పర్ష్ శ్రీవాస్తవ ఇప్పుడు చైతన్య ఔఅ24 సినిమాలో జాయిన్ అవుతున్నాడు. ఆయనకు ప్రాజెక్ట్ లోకి స్వాగతం అని మేకర్స్ పోస్టర్ విడుదల చేశారు. ఆయనది నటనకు స్కోప్ ఉన్న అత్యంత ముఖ్యమైన పాత్ర అని అంటున్నారు. కాగా, స్పర్ష్.. ఆస్కార్ అవార్డ్స నామినేటెడ్ లాపతా లేడీస్ సినిమాలో నటించి మంచి మార్కులు కొట్టేశాడు. ఈ సినిమాలో స్పర్ష్ నటనకు హిందీ ఆడియెన్స్ ఫిదా అయ్యారు. అలాంటి నటుడు తెలుగులో నాగచైతన్య సినిమాతో ఎంట్రీ ఇవ్వడంతో ఫుల్ హైప్ క్రియేట్ అయ్యింది. అయితే తాపతా లేడీస్ సినిమా విషయానికొస్తే, ఈ సినిమా ఆస్కార్ అవార్డ్స కు దేశం నుంచి ఉత్తమ సినిమాగా ఎంపికైంది. కానీ, అవార్డ్ గెలుచుకోలేకపోయింది. ఇక ఈ సినిమా మైథలాజికల్ జానర్ గా తెరకెక్కనుంది. చైతన్య ఇప్పటివరకు లవ్ అండ్ రొమాంటిక్, ఫ్యామిలీ ఎంటర్టైనర్, యాక్షన్ డ్రామా జానర్ లలో నటించారు. తొలిసారి పూర్తి స్థాయి మైథాజికలక్ గా తెరకెక్కుతుండడంతో ఆసక్తి నెలకొంది. అలాగే ఇది ఒక హై- కాన్సెప్ట్ చిత్రంగా రూపొందుతుంది. సినిమాలో హై క్వాలిటీ విజువల్స్ ఉంటాయని, అవి ప్రేక్షకులకు ఒక కొత్త అనుభవాన్ని ఇచ్చేలా రూపొందిస్తున్నారు. తాజా అప్డేట్ తో అంచనాలు పెరిగిపోయాయి. కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శ్రీ వెంకటేశ్వర సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**